శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# విజయం దిశగా ఎమ్మెల్సీఅభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి?



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** గురువారం చిత్తూరులో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం దిశగా దూసుకుపోతున్నారు. ఉదయం 8 గంటలనుండి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాయంత్ర 8 గంటలవరకు సాగింది. నాలుగు రౌండ్లు పూర్తి అయ్యే సరికి 1726 ఓట్లు సాధించి ప్రత్యర్థి అయిన పిడిఎస్ అభ్యర్థి బాబురెడ్డిపై 431ఓట్ల ఆదిక్యాన్ని సాధించారు. ఇద్దరు అభ్యర్థులు కొన్ని రౌండ్లరో హోరా హోరీగా పోటీ పడిగా చివరి రౌండ్‌లో మాత్రం చంద్రశేఖర్‌రెడ్డి అత్యధిక ఓట్లు సాధించి విజయానికి దగ్గరయ్యారు. కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తూర్పురాయలసీమ ప్రాంతంలో ఎవరిని నిలబెట్టాలో కూడా అర్థంగాని పరిస్థితిలో ఉన్న వైకాపా పార్టీకి కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేత, రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పలు సేవా కార్యక్రమాలు సాగించి మంచిపేరును సొంతం చేసుకున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆశాకిరణంగా కనిపించారనే చెప్పాలి. జిల్లా ఏర ్పడిన నాటినుండి పిడిఎఫ్ అభ్యర్థులే ఎమ్మెల్సీలుగా గెలుస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్న తరుణంలో పర్వతరెడ్డి గెలుస్థాను అనే అంశాన్ని పక్కన పెడితే పోటీ కూడా ఇవ్వలేదు అని అనుకున్న సందర్భంలో ప్రస్తుత ఫలితాలు అందరిని ఆశ్చర్యానికి గుర్తిచేస్తున్నాయి. ప్రభుత్వంపై చాలా వ్యతిరేఖంగా ఉన్నప్పటికి ఉపాధ్యాయులు పర ్వతరెడ్డి చం ద్రశేఖర్‌రెడ్డి సేవా భావానికి, మంచితనానికి విలువ ఇచ్చారనే చెప్పాలి. ఎన్నికల ప్రచారంలో సైతం ఆయన అలుపెరుగకుండా చెన్నా పెద్దా అని తేడా లేకుండా మూడుజిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలను, విద్యార్థి సంఘాలను, రాజకీయ ప్రముకులను, నాయకులను, ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకులను, అధ్యాపకులను పలుమార్లు కలిసి తనను గెలిపించాలని కోరటం జరిగింది. అలాగే పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కుమారుడు, భార్యలు కూడా ఆయన తరుపు ప్రచారం సాగించటం కలిసి వచ్చింది. కాగా నాలుగు రౌండ్లు పూర్తి అయ్యే సరికి 50శాతం కంటే ఎక్కువ ఓట్లు ఎవ్వరికి రాకపోవటంతో రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించనుండటం జరిగింది.కానీ వైకాపా అభ్యర్థి గెలుపుమాత్రం ఇంక నామమాత్ర ప్రకటను అడుగు దూరంలో ఉంది.

**విజయంపై ధీమా వ్యక్తంచేసిన వైకాపా నాయులు:**

పోటా పోటీగా సాగుతున్న తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తమ అభ్యర్ధి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తప్పక విజయం సాధిస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు అనవాయితీగా వస్తున్న చరిత్రను తమ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి తిరగరాయనున్నారని, పిడిఎఫ్ అభ్యర్ ్దల కంచుకోటగా ఉన్న తూర్పురాయలసీయ ఎమ్మెల్సీ ల్లో తమ పార్టీ జెండా ఎగురవేయటం తథ్యమనా ్నరు. కాగా వైకాపా జిల్లా అధ్యక్షులు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే పొలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మేరిగ మురళీ, తదితరనాయకులు కూడా తమ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి తప్పక విజయం సాధిస్తారని దీమాను వ్యక్తంచేశారు.

# గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**కండలేరుడ్యాం(రాపూరు),మార్చి16ప్రభాతవార్త** కండలేరుడ్యాంలో వున్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ బాలికల విద్యాలయంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ కె.బారతి కోరారు. కళాశాలలో 5వ తరగతి,జూనియర్ ఇంటర్‌లో యం.ఇ.సి, సి.ఇ.సి గ్రూపులకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన 24 తేదీ లోపు వారి ధరఖాస్తులు అన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. వివరాలకు గురు కుల పాఠశాలలో సంప్రదించాలని కోరారు. 5వ తరగతిలో80 సీట్లు, జూనియర్ ఇంటర్ యం.ఇ.సిలో 40 సీట్లు, సి.ఇ.సిలో 40 సీట్లు ఖాళిగా వున్నాయన్నారు. 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థినీలో వారి సోంత జిల్లా వాసులై వుండి 3,4 తరగతులు ప్రభుత్వలేక ప్రవేటు గుర్తింపు పోందిన పాఠశాలలో చదివి వుండాలన్నారు. 2022.23 విద్యాసంవత్సరంలో 10వతరగతి పరిక్షలు రాసిన వారు అర్హులని తెలిపారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం మనందరికి స్ఫూర్తిదాయకం



**నెల్లూరు అర్బన్,మార్చి16,ప్రభాతవార్త** తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని,వారి త్యాగం మనందరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు.గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ చక్రధర్‌బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లాగా పిలువబడుచున్నదని,ఆ మహనీయుని పేరుతో మన జిల్లా పిలవబడటం,మన జిల్లా వాసులు కావడం మనందరికి గర్వకారణమన్నారు.ఈ రోజు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళ్ళు అర్పిస్తూ,ఆయన జీవిత చరిత్రలో ఎన్నో అంశాలను మనం తెలుసుకున్నామన్నారు.ఆయన నమ్మిన సిద్ధాంతాలను,ఆయన ప్రాణత్యాగం చేసిన పరిస్థితులను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు.సత్యం,అహింస వంటి మార్గాలను ఆచరిస్తూ ఎంతోమంది మహనీయులు స్వాతంత్ర సమరంలో ప్రాణత్యాగం చేయడం జరిగిందని వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.దేశంలో 145కోట్ల జనాభా ఉండి కూడా ఎక్కడా ఎలాంటి గొడవలులేకుండా శాంతి సౌభ్రాతృత్వం,సోదర భావంతో జీవించగలుచున్నామన్నారు. అటువంటి దేశాన్ని అందించిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.స్వాతం త్ర్యాన్ని సాధించి 75సంవత్సరాలు దాటిందని,ఆ స్ఫూర్తిని మర్చిపోకుండా నేటి యువత దేశం గర్వించదగ్గ పౌరులుగా సత్ప్రవర్తనతో మెలగాలని అకాక్షింస్తూ అందరికీ మరోసారి అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,జిల్లా పర్యాటక శాఖాధికారి కనకదుర్గా భవాని,ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు,కలక్టరేట్ సిబ్బంది,వివిధ శాఖల సిబ్బంది తదితరులు

# ఇంటర్ పరీక్షల్లో నలుగురు విద్యార్థుల డీబార్



**నెలూ ్లరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** మంగళవారం జిల్లాలోని 95 పరీక్షాంకేద్రాల్లో ఇంటర్‌ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఈ పరీక్షల్లో నలుగురు విద్యార్థులు మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతుండగా అధికారులు పట్టుకుని వారిని డీబార్ చేశారు. ఆత్మకూరు జెడ్పీహైసూ ్కల్‌లో ఒక విద్యార్థి, ఆత్మకూరు జిజేసీ సెంటర్‌లో ఇద్దరు, మర్రిపాడు జిజేసి సెంటర్‌లో మరో విద్యార్థి ని అధికారులు డీబార్ చేశారు. కాగా రెండవరోజు జరిగిన ఈ పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 24362మంది పాల్గొనాల్సి ఉండగా 23827మంది హాజరైయ్యారు. 535మంది గైర్హాజరైయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1703మంది హాజరు కావాల్సి ఉండగా 1588మంది హాజరైయ్యారు. 115మంది గైర్హాజరైయ్యారు. మొత్తంగా 650మంది పరీక్షకు గైర్హాజరైయ్యారు. నగరంలోని స్థానిక అరవింద్ నగర్‌లోని వివేకానంద, నారాయణ జూనియర్ కళాశాలల్లో పరీక్షాంకేంద్రాలను జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు తనిఖీచేసి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. అలాగే ఇంటర్ బోర్డు అధికారిణి ఎస్.శేషుకుమారి జిల్లాలోని ఆత్మకూరు,మర్రిపాడులోని పరీక్షాకేంద్రాలను తనిఖీచేశారు. ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు, జిల్లా వృత్తివిద్యాశాఖ అధికారి కె.మదుబాబు, డిఈసీ సభ్యులు బాల సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్లైయింగ్ స్క్వాడ్, ప్రత్యేకబృందాలు కలిపి 79 కేంద్రాలను తనిఖీచేశారు.

ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు విద్యార్థులు డీబార్ కావటం దురదృష్టకమరమన్నారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడటం మంచిది కాదని, కష్టపడి విద్యార్థులు చదవాలని కోరారు. అనవసర భయాలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు. నిభందనల మేరకు పరీక్షలు జరిగేందుకు అన్నీ చర్యలు తీసుకున్నామని, పరీక్షల నిర్వహణలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే కంట్రోల్ రూంకు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

# మాక్ అసెంబ్లీ నిర్వహించిన ఎమ్మెల్యే



**నెల్లూరు(హరనాధపురం),మార్చి16, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు మాట్లాడేందుకు అసెంబ్లీలో తనకు సమయం కేటాయించలేదని మైకు సైతం ఇవ్వడానికి తిరస్కరించారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశ్యాల నుండి తనను బహిష్కరించినందుకు నిరసనగా రూరల్ కార్యాలయంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తనకు 5నిమిషాలు సమయం ఇవ్వలేదని తనను దూషించేందుకు మంత్రులకు 40నిమిషాలు సమయం ఇచ్చారని ఆరోపించారు.గాంధీగిరిలో నిరసన చేస్తే సస్పెండ్ చేసి మార్షల్ చేత బయటకు పంపిచామన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను ప్రవర్తించలేదని తెలిపారు.తనను అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ సమస్యలను పరిష్కరించమని అడగడమే తాను చేసిన తప్పా అని ప్రశ్నించారు.ఈ నెల 30వ తేదీ లోపు పొట్టేపాలెం,ములుముడి కలుజుపై వంతెనలకు ప్రభుత్వం పరిష్కారం చూపకపోతే ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 8గంటలకు నుంచి సాయంత్రం 5గంటల వరకు ఒంటరిగా 9గంటలపాటు జలదీక్ష చేపడతానని ప్రకటించారు.

# నగర సుందరీకరణ పనులు పరిశీలించిన కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మార్చి16, ప్రభాతవార్త** నగర సుందరీకరణ పనులలో భాగంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ కింద చేపట్టిన వివిధ నిర్మాణాలను వేగవంతం చేయాలని కమీషనర్ హరిత అధికారులను ఆదేశించారు.

ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఫ్లైఓవర్ కింద ప్రాంతాన్ని కమీషనర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రధాన మైన కూడలి అయిన ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాంలో పచ్చదనం పెంపొందించేందుకు అందమైన పూలమొక్కలను నాటి,వాటిని నిరంతం సంరక్షించాలని అధికారులకు కమీషనర్ ఆదేశించారు.

నగరంలోని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఫ్లైఓవర్ కింద పిల్లర్‌ల మధ్య ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

పండ్ల,పూల దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరుపుకునేందుకు వీలుగా విశాలమైన ప్లాట్‌ఫామ్స్ నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు అనీల్, మాధవి పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



**సైదాపురం మార్చి 16 ప్రభాతవార్త** మండల పరిధిలోని సైదాపురం ,అనంతమడుగు పంచాయితీలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుధాకర్‌రాజు గురువారం ఆఖస్మికంగా తనీఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతు సోషల్ ఆడిట్ నిమిత్తం ఈ-పంట నమోదు జాబితాపై మండలంలో ఉన్న 19 రైతు భరోసా కేంద్రాలలో రైతుల జాబితాను ప్రచరించాలని తెలిపారు. ప్రభుత్వ పధకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సహాయకులు రైతులకు విక్రయించిన ఎరువులకు సంబంధించి నగదును ఏపి మార్క్‌షెడ్‌లో సకాలంలో చెల్లించాలని తెలిపారు.ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తదితరులున్నారు.

# వీధి కుక్కల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి16,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో వీధి కుక్కల నియంత్రణకై జంతు సంరక్షణ చట్టాలను అనుసరించి తగిన పటిష్ట చర్యలు తీసుకోవాలని కమీషనర్ హరిత ఆదేశించారు.కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్‌లో ఆరోగ్యశాఖాధికారి,వెటర్నరీ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా వీధి కుక్కల గణాంకాలను సేకరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.శస్త్ర చికిత్సలు చేసిన కుక్కలను ఇన్ఫెక్షన్ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జంతు సంరక్షకురాలు ఉమాదేవి కూడా పాల్గొన్నారు.

# ఆముదాలదిన్నెలో చోరీ...15 వేలు నగదు, రెండు సెల్‌ఫోన్లు అపహరణ

**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామంలో నిద్రిస్తున్న వ్యక్తుల వద్ద గుర్తు తెలియని దుండగులు 15 వేలు నగదు, రెండు సెల్‌ఫోన్లు చోరీ చేశారు. గురువారం బాధితులు తేజ, జనార్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరరావులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలావున్నాయి. పొలాల్లో వరి గడ్డిని చుట్టే యంత్రాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో దోమ తెర వేసుకొని నిద్రపోయేవారు. అయితే గుర్తు తెలియని దుండగులు దోమతెరలు కోసివేసి తేజ దగ్గర వున్న 15 వేల రూపాయల నగదు, మిగతా ఇద్దరు వున్న సెల్‌ఫోన్లు చోరీ చేశారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విధులలో నిర్లక్ష్య వహిస్తే చర్యలు



**సైదాపురం మార్చి 16 ప్రభాతవార్త** వైద్యసిబ్బంది విదులలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా డివిజన్ హెల్త్ అండ్ ప్రోగ్రామ్ అధికారి దయాకర్‌రావు హెచ్చరించారు.సైదాపురంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఆఖస్మికంగా తనీఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వ్యాక్సినేషన్‌కు సంబందించి సరిగా నిర్వహణ చేయడం లేదని తెలిపారు.ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు.ఆయన వెంట వైద్యులు శ్రావణి,సూపర్నెంట్ వాసురావు,తదితరులున్నారు.

# భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది అమరజీవి

**నెల్లూరుటౌన్, మార్చి16 ప్రభాతవార్త** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం అమరజీవి పోట్టి శ్రీరాములు నాంది పలికారని పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ నెల్లూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి. రవీంద్ర అన్నారు.అమరజీవి శ్రీ పోట్టి శ్రీరాములు జయంతిని పురష్కరించుకోని గురువారంనెల్లూరులోని మెప్మా కార్యలయంలో ఆయన శ్రీ పోట్టి శ్రీరాములు చిత్రపటానిక పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగు మాట్లాడే ప్రజలందరి కోసం ప్రత్యేక తెలుగు రాష్టం కావాలని ఆంధ్ర రాష్ట సాధనకకు శ్రీ పోట్టి శ్రీరాములు ఆమరణ నిరాహర దీక్షచేసి ఉమ్మడి మద్రాసు రాష్టం నుండి ఆంధ్రప్రదేశ్‌ను సాధించారని అన్నారు.అమరజీవి తన ప్రాణాలను సైతం లెక్క చేయక ఆంధ్ర రాష్టాన్ని సాధించారన్నారు. ఆయనతోనే భాషా ప్రయుక్త రాష్టాల ఏర్పాటకు నాంధి పలకడం జరిగిందన్నారు. అటువంటి శ్రీ పోట్టి శ్రీరాములు ఈ జిల్లా వాసి కావడం, ఆయన పేరుతో ఈ జిల్లాను పిలవడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా కార్యలయ సిబ్బంది వున్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం మార్చి 16 ప్రభాతవార్త** మండలం లో సచివాలయం,రైతు భరోసా కేంద్రం,వైఎస్ఆర్ ఆరోగ్యకేంద్రం భవననిర్మాణాలకు సంబందించి సిమెంట్ సుమారు కోటి రూపాయాలు అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అవినీతికి పాలుపడిన పంచాయితీ రాజ్ శాఖ అధికారులపైచర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డి.పి పోలయ్య డిమాండ్ చేశారు.స్థానిక ఆరోగ్యకేంద్రం వద్ద ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు సంక్షేమ పధకాలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత ్వ భవనాలు నేర్మిస్తున్న నేపద్యంలో పంచాయితీరాజ్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు సరిగా జరగడంలేదని సుమారు మండలంలో కోటి రూపాయాలకు సంబంధించి గోల్‌మాల్ అయ్యాయని వస్తున్న వార్తలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఐఎఫ్‌టియు రాష్టనాయకులు రమేష్‌కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మద్రాశీలకు గుర్తింపు తెచ్చిన మహనీయుడు



**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రరాష్టం ఏర్పడక మునుపు ఆంధ్రులను మద్రాశీలని పిలిచేవారని ఆంధ్రులకు తగిన గుర్తింపు లేని రోజుల్లో వారికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఆలోచనతో శ్రీపొట్టిశ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఆయన ప్రాణాలను అర్పించి తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు శ్రీపొట్టిశ్రీరాములని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని పురస్కరించుకుని గురువారం నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీకి ప్రియశిష్యుడని, గాంధీతో కలిసి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియాల్లో శ్రీరాములు పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్య సమరంలో భాగంగా జైలు కూడా అనుభవించాడని వెల్లడించారు. అలాంటి మరో 11మంది ఉండి ఉంటే కేవలం ఏడాది కాలంలో బ్రిటీష్ వారిని తరిమి కొట్టి స్వాతంత్ర్యం తెచ్చే వారమని మహాత్మాగాంధీ చెప్పిన విషయాలను ఆయన గుర్తుచేశారు. అణగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి, మూలాపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలోకి గిరిజనులకు ప్రవేశం కల్పించాలని ఆనాడు ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు. దైవత్వం కులమతాల కతీతంగా ఉండాలని గిరిజనులకు దేవస్థానంలోకి అనుమతించే వరకు శ్రీరాములు పోరాటాన్ని ఆపలేదన్నారు. మనం పోరాటం చేయాల్సింది కులం కోసం కాదని, సమాజం కోసం పోరాడాలని, భావితరాలకు పొట్టిశ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అబ్దుల్ అజీజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డపనేని.రాజానాయుడు, కంటే.సాయి, బ్రహ్మంగుప్తా, దర్శి.హరికృష్ణ, మిర్చి.రవి, సుబ్రమణ్యం, మాదాల.కొండలరావు, జలదంకి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములుకు ఘన నివాళులు



**నెల్లూరు(హరనాధపురం),మార్చి16,ప్రభాతవార్త** అమరజీవి శ్రీ పొట్టి ్ శ్రీరాములు జయంతి సందర్భంగా వైయస్సా ర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షులు మొయిళ్ల గౌరి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి,బొబ్బల శ్రీనివాసయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

- మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్

కుప్పం,మార్చి 17 ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం చేసిన ప్రాణత్యాగం మరువలేనిదని మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం, అమరజీవి విగ్రహాల వద్ద పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేపట్టిన ఫలితంతోనే దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు.

తెలుగుజాతి ఆయన సేవలను మరువలేరన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ విద్యాసాగర్, కమీషనర్ రవిరెడ్డి, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, కౌన్సిలర్లు రంగయ్య, మోహన్‌రాం, రాజ్‌కుమార్, జిమ్‌దాము, జాకీర్, సురేష్, శ్వేత దీప గ్యాస్ ఏజెన్సీ అధినేత విఎ చంద్రశేఖర్, నేతలు పిఎస్ సతీష్‌కుమార్, వెంకటేష్, బృందమాల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

చిత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త:



చిత్తూరు జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 122వ జయంతి పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర ఆవరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి అయిన మహాపురుషుడన్నారు. అలాగే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆజ్యం పోసిన వారన్నారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమంలో చేరి ఆయనకు శిష్యుడు అయ్యారన్నారు. అలాగే ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్ళారన్నారు. అలాగే ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ లక్ష్మీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎంటిఇఓ మధు, డిపిఓ ఏఓ ఎంవి మోహన్‌రావు, ఎఎఓ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి జగనన్న మాభవిష్యత్తు కార్యక్రమం

సదుం, మార్చి 16 ప్రభాతవార్త

ఈనెల 18 నుంచి మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల గృహసారధుల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన సదుంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సచివాలయ కన్వీనర్ ఆధ్వర్యంలో వాలంటీర్లు ద్వారా గృహసారధులు ఈకార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అందరు వారికి కేటాయించిన 25 ఇళ్లలో తప్పనిసరిగా కార్యక్రమం చేపట్టాలన్నారు. మండలంలో ఈనెల 26వరకు ఈకార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప,జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి,మంత్రి పీఏ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొంటారని చెప్పారు.

## ఆర్యవైశ్య సంఘంచే ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

కుప్పంరూరల్, మార్చి 17 ప్రభాతవార్త





కుప్పం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ అమరజీవి ప్రాణత్యాగాన్ని వివరించి అమరజీవి అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు దక్ష ప్రకాష్, అధ్యక్షుడు సతీష్‌కుమార్, సంఘ ప్రతినిధులు చంద్రశేఖర్, ఆనంద్‌కుమార్, శ్రీనివాసులు, మధు, నాగరాజ్, అప్పి, రాజు, సాయినాథ్, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

అడవిబూదుగూరులో : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని మండలంలోని అడవిబూదుగూరు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం చిట్టిబాబు మాట్లాడుతూ అమరజీవి ఆదర్శ, అభ్యుదయ భావాలను, ఆయన సేవా,త్యాగనిరతిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నాగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎం వైఎస్ జగన్‌ను కలసిన ఎమ్మెల్సీ భరత్

కుప్పం, మార్చి 17 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ, చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాసన మండలి సమావేశాలకు ఎమ్మెల్సీ భరత్ హాజరయ్యా రు. ఈసందర్భంగా అసెంబ్లీ లాబీలో వచ్చిన సిఎం జగన్‌ను ఎమ్మెల్సీ భరత్ కలిశారు. ఈసందర్భంగా కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి సిఎంకు ఆయన వివరించారు. కుప్పం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని సిఎం ఎమ్మెల్సీ భరత్ భుజం తట్టి పేర్కొన్నారు. అలాగే చిత్తూరు జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై సైతం సిఎం ఆరా తీశారు. సిఎంను కలసిన వారిలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సైతం ఉన్నారు.

## హామీ నిలబెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, మార్చి 17 ప్రభాతవార్త



కుప్పం మున్సిపాలిటీ పరిధి పాతపేట చెరువు కట్టనుంచి స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయం వరకు ఉన్న ప్రధాన రహదారి డివైడర్‌లో నూతనంగా ఎల్ఇడి బటర్ ఫ్లై లైట్ల ఏర్పాటును కుప్పం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ ప్రారంభించారు. గతకొంతకాలంగా ఈ మార్గంలో ఉన్న డివైడర్లలో లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఆ ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటుచేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారు.పట్టణంలో ప్రజలకు మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కుప్పాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా మలచడమే తమ ధ్యేయమని చైర్మన్ పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక

చిత్తూరురూరల్, మార్చి 16 ప్రభాతవార్త:

ఈనెల 19న గుంటూరులోని బి.ఆర్.స్టేడియం నందు శాప్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా జట్టును ఎంపిక చేస్తున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 23నుంచి 26వరకు హర్యానాలో జరిగే 69వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనవలసి వుంటుందన్నారు. పోటీలో పాల్గొనే మహిళా కబడ్డీ క్రీడాకారులు తమతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డు తీసుకొని వెళ్లాలని సూచించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గ్రామాలలో ప్రజలకు సక్రమంగా వైద్యసేవలందించాలి

తవణంపల్లె, మార్చి 16 ప్రభాతవార్త:



ఆశా కార్యకర్తలు గ్రామాలలోని ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారులు డాక్టర్ దాత్రేయచౌదరి, డాక్టర్ రపియాంకలు అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో ఆశా డే సమావేశం జరిగింది. ఈసందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ యుక్త వయస్సు బాలికలు బాగా చదువుకోవాలని,సరైన వయస్సులో వివాహం చేసుకోవాలని తదితర అంశాలపై ఆరోగ్య విద్యా బోధన చేయాలని సూచించారు. అలాగే గ్రామాలలో డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్య సేవలందించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. గర్భిణీలు, బాలింతలకు, స్కూల్ పిల్లలకు ఐరన్ మాత్రలను అందించాలని, ప్రజలకు నోటి శుభ్రత గురించి వివరించాలని డాక్టర్ దాత్రేయ చౌదరి, డాక్టర్ ప్రియాంకలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌ఎన్ భారతి, హెల్త్ సూపర్‌వైజర్లు, మండల వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ విజయం



చిత్తూరురూరల్, మార్చి 16 ప్రభాతవార్త:

నిన్న జరిగిన పాకాల రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ పోటీ పడగా సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. సెక్రటరీగా ఇ.అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా దేవిడ్ సుకుమార్, ట్రెజరర్‌గా ఎర్రయ్య. అలాగే కమిటీ సభ్యులుగా సురేష్, ఉపేంద్ర,శంకరప్ప, రమేష్, రమణలు ఎంపికయ్యారు. కాగాఎంపికైన సభ్యులకు గుంతకల్ డివిజినల్ కార్యదర్శి, ఉపాధ్యక్షులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## విధి నిర్వహణలనిర్లక్ష్యం నిర్వహిస్తే చర్యలు.

– ఎంపిడిఓ శ్రీనివాస్ విశ్వనాథ్.

పెద్దపంజాణి మార్చి 16 ప్రభాతవార్త :



గ్రామ సచివాలయం సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని విధినిర్వహణలో నిర్లక్ష్యం నిర్వహిస్తే చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పేర్కొన్నారు.గురువారం మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి విధులపట్ల ఆలస్యం చూపిన సచివాలయ ఉద్యోగులను మందలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి హాజరునమోదు విషయంలో క్రమశిక్షణ పాటించాలన్నారు.ప్రస్తుతం ఆన్‌లైన్ విదానం రావడంతో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యోగులను గమనించడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు నమోదును ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టర్,జిల్లా రెవిన్యూ అధికారి,జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు వివిధ కాన్ఫరెన్సుల ద్వారా సమీక్షిస్తుంటారని సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఇంటి పన్నులు కట్టక పోతే చర్యలు : కమీషనర్

వెంకటగిరి మార్చి16 ప్రబాతవార్త



ఇంటి పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ వెంకట్రామయ్య తెలిపారు.గురువారం ఆయన సిబ్బందితో కలిసి పట్టణ పురవీదుల్లో ఇంటి పన్నులు చెల్లించాని రా ల్యి నిర్వహించారు.ఈ సందర్భగ ఆయన మాట్లాడుతూ దాదాపు నాలుగు కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నట్లు తెలిపారు.ఇంటి పన్నులు చెల్లించక పోతే సిబ్బందికి జీతాలు ఇవ్వలేమని,పట్టణంలో అభివృద్ధి పనులు చేయలేమని తెలిపారు.పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.మెండి బాకీలు ఉన్నవారి పేర్లను దినపత్రికలో ప్రచురిస్తామన్నారు.ఆయన వెంట ఆర్ఐ కోటేశ్వరరావు,సిబ్బంది ఉన్నారు,.

## సూళ్లూరుపేటలో పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

సూళ్లూరుపేట, మార్చి 16 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో అమరజీవి పొట్టిశ్రీరాములు 120వ జయంతిని పురస్కరించు కొని కచ్చేరి వీధిలోని శ్రీరాములు కాంస్య విగ్రహానికి గురువారం ఘనంగా నివాళి అర్పించారు. సూళ్లూరుపేట జూనియర్ ఛాంబర్ ఆధ్వర్యంలో, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. అనంతరం స్థానికభవిత స్కూలులో విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడెట్‌లో అన్ని రంగాలకు ప్రాదాన్యత -వైసిపి జిల్లా అద్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


వెంకటగిరి మార్చి16 ప్రబాతవార్త



అసెంబ్లీలో ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నిరంగాలకు ప్రాదాన్యత ఇచ్చిట్లు వైసిపి జిల్లా పార్టి అద్యక్షులు,నియోజవర్గ సమన్వయ కర్తనేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భగ ఆయన మాట్లాడుతూ అన్ని కులాల కార్పోరేషన్లకు నిదులు కేటాయించినట్లు తెలిపారు.అలాగే చేనేత రంగానికి కూడ ప్రత్యేక ప్రాదాన్యత ఇచ్చి నిదులు కేటాయించినట్లు తెలిపారు.వ్యవసాయానికి కూడ పెద్ద పీట వేసినట్లు తెలిపారు.సాగు నీటి ప్రాజెకు ్టలకు నిదులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ సంతోష కరంగా ఉందన్నారు.నెల 21 వ తేదితో ఎన్నికల కోడ్ ముగుస్తుందని అన ంతరం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్ళి జగన్‌మోహన్ రెడ్డిని సిఎం చేయాలని కోరుతానని తెలిపారు.నియోజవర్గంలో వైసిని భారి మెజాటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తానని తెలిపారు.మూడు స ంవత్సరాల 9 నెలల వైసిపి ప్రభుత్వంలో లక్షా97 వేల కోట్ల రూపాయల సంక్షేమ పదకాలను ఖర్చు చేసినట్లు తెలిపారు. 175 నియోజవర్గాల్లో వైసిపి విజమే లక్ష్యంగ కృషిచేయాలని ఆయన ప్రార్టి శ్రేణులకు పిలుపు నిచ్చారు.తిరుపతి జిల్లాలో అన్ని నియోజవర్గాల్లో వైసిపి బారి మెజారిటీతో విజయకేతం ఎగుర వేస్తుందన్నారు.సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలన రామరాజ్యంను తలపిస్తున్నట్లు చెప్పారు.రాజకీయ పార్టిలకు అతీతంగ సంక్షేమ పదకాలను సిఎం అందిస్తున్నట్లు తెలిపారు.కరోన సంయంలో ఆర్ధిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పదకాలను పేదలకు అందిం చిన ఘనత సిఎం దేనన్నారు.జీవితాంతం సం క్షేమపదకాలు అందాలంటే జగన్ సిఎంగ ఉండాల న్నారు. నియోజవర్గ స్దాయి పార్టి కార్యలయాన్ని కూడ త్వరలో ప్రారిబిస్తున న్నట్లు తెలిపారు.నియోజవర్గ ప్రజలకు 24గంటలుఅందుబాటులోఉంటానని వివరించారు.తననుఎప్పుడైన వచ్చి కలిసి సమస్యలు చెప్పావచ్చునని వివరించారు. నియోజవర్గం లోనిప్రదానసమస్యలను సిఎం దృష్టికి తీసుకోని వెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారు.

# ముత్యాలమ్మను దర్శించుకున్న ఎంఎల్‌సి కళ్యాణ్ చక్రవర్తి దంపతులు

చిల్లకూరు మార్చి 16 ప్రభాతవార్త



తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర మూడోవరోజు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ శ్వేత దంపతులు పోలేరమ్మ,ముత్యాలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరితో పాటు ఆర్‌డిఓ కిరణ్‌కుమార్ గూడూరు మున్సిఫల్ కమీషనర్ సాయినాద్,కూడా అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరి రాకతో ఆలయ అధికారులు,నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామాలతో పూజలు చేసి వారిని శాలువాలు వేసి సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు 1984లో మాతండ్రి బల్లి దుర్గా ప్రసాద్‌రావు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వేమారెడ్డి కుటుంబం సహాయ సహకారాలతో చిన్న గుడిగా ఉన్న అమ్మవారిని ప్రతి ఏటా జాతర నిర్వహిస్తు అంచెలంచలుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఎంఎల్‌సి అభ్యర్థులు గాఉన్న వారు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వేడుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరలా 2024లో ముఖ్యమంత్రి కావాలని అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు జి స్వర్ణ,ఎంపిపి తుపాలకుల వెంకటరమణమ్మ,వైస్ ఎంపిపి కుమారస్వామి రెడ్డి, జడ్‌పిటిసి మన్నెం శ్రీనయ్య,నాయకులు పెజ్జాయి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,దువ్వూరు కృష్ణారెడ్డి, దువ్వూరు వినయ్‌రెడ్డి, చెరుకూరు పద్మజా, యరటపల్లి సనత్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు సాయి కృష్ణారెడ్డి,దువ్వూరు చంద్రారెడ్డి,థమ్సప్ హరి,ఎస్‌సిఎస్‌టి మెంబర్ దాసరి వెంకటేశ్వర్లు,కందుకూరు సుబ్బరాయుడు,ఒ శివకుమార్,శనగ హరిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు

-కమాండెంట్ పి ప్రకాష్



వెంకటగిరి మార్చి16 ప్రబాతవార్త

రాష్ట్రం కోస ం ప్రాణలర్పించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములని 9వ ప్రత్యేక పోలిస్ బెటాలియన్ కమాండెట్ పి ప్రకాష్ తెలిపారు.పొట్టి శ్రీరాములు జయంతి సందర్భగ ఆయన చిత్రపటానికి బెటాలియన్‌ల్లో పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భగ ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం నిరాహర దీక్షచేసి ప్రాణ త్యాగం చేసినట్లు తెలిపారు.ఆయన మరణించిన ప్రజల వృదయాల్లో చిరస్దాయిన ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

– ఎంపిపి అశ్విని మురుగేష్

కుప్పంరూరల్, మార్చి 16 ప్రభాతవార్త



మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని ఎంపిపి అశ్విని మురుగేష్ సూచించారు. గురువారం స్థానిక డిఎంఐ మహిళా ఫెడరేషన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటుగా స్త్రీలు నేడు అనేక రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితం అనే నానుడి పోయిందన్నారు. మహిళలు కూడా సమాజంలో తమ శక్తి సామర్థ్యాలను గుర్తుంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఎంఐ స్థాపకులు డా॥ అరుల్ రాజ్, ప్రొఫెసర్ డా॥ సత్యవాణి, రెవ జేమ్స్, లలిత, అరుల్ శీలి, జెనీ మలియ, మహిళలు పాల్గొన్నారు.

## 18 నుంచి సదుంలో గంగజాతరలు

సదుం,మార్చి16ప్రబాతవార్త

మండల పరిదిలో ఈనెల 18 నుంచి గంగజాతరలు ప్రారంభం కానున్నాయి. సదుం రేగల్లురోడ్డులోని శ్రీసిలింకూరి యల్లమ్మ తల్లికి 18, 19వ తేదీలలో జాతర జరుగుతుంది. 18వ తేదీ అమ్మవారకి అబిషేకం, అలంకారసేవ ఉదయం నిర్వహిస్తారు. సాయంత్రం పల్లకీ సేవ, గంగరాళ్లపూజ,రాత్రి ఆసాదివారి కథ ఉంటుంది. 19న ఆదివారం ఉదయం నుంచి దీలు,బోనాలు ఉంటాయని అనంతరం అన్నదాన కార్య్నకమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా సదుం, పాలమంద, బూరగమంద,రెడ్డివారిపల్లె, చెరకువారిపల్లె, కంభంవారిపల్లె గ్రామాలలో కూడా సోమవారం గంగజాతరలు నిర్వహించనున్నారు. ఈమేరకు గతఆదివారంగ్రామాలలోచాటింపువేశారు.శనివారం నుంచి దున్నపోతును గ్రామాలలో ఊరేగించనున్నారు.

## గర్భవతులందరికీ అల్బెండజోల్ మాత్రలు

యాదమరి, మార్చి 16 ప్రభాతవార్త:



గర్భవతులందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని డిపిహెచ్‌ఎంఓ రేణుకప్రభ పేర్కొన్నారు. యాదమరి పిహెచ్‌సిలో గురువారం జరిగిన ఆశా వర్కర్ల నెలవారీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి అల్బెండజోల్ మాత్రలను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తున్నామని, ఈ క్రమంలో ఈ నెల 17, 18 తేదీల్లో గర్భవతులందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా కడుపులో వున్న నులిపురుగులు మృతి చెంది రక్తహీనత కలుగకుండా చేస్తోందన్నారు. పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్ల సహాయ సహకారాలతో దిగ్విజయంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నిర్మలమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజ్ఞానంద ఆశ్రమంలో ఘనంగా అఖండ రామకోటి

కుప్పంరూరల్, మార్చి 17 ప్రభాతవార్త



కుప్పం పట్టణం టిబి రోడ్‌లోని శ్రీ సుజ్ఞానంద ఆశ్రమంలో అఖండ రామకోటి భజన కార్యక్రమాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సోమ శేఖర శాస్త్రి అధ్వర్యంలో ప్రత్యేక హోమాలు జరిపారు. మూడు రోజులపాటు భజన బృందాలు రామకోటి పాడారు. కార్యక్రమంలో వెంకటాచలపతిశెట్టి, రాజు, నందకుమార్, చంద్ర, మురుగేష్, బాబు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి




**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు తన ప్రాణాలను లెక్క చేయక 52 రోజులుపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి మనకు తెలుగు రాష్ట్రాన్ని అందించిన మహానీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు. విద్యార్దులు వారిలోని కర్తవ్యదీక్షతను త్యాగాన్ని నేడు అలవర్చుకోవాలని ఈ సందర్బంగా ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## బోగోలులో అమరజీవి జయంతి వేడుకలు



**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గురువారం భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం అశువులు బాసిన స్వర్గీయ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో గోవిందరావు, సిబ్బంది, విశ్వనాధరావుపేట పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, సచివాలయ సిబ్బంది అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్మంగా ఆయన చేసిన త్యాగాలు స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కృషి చేయాలని సూచించారు.

## అమరజీవి స్మారక భవనంలో నివాళులర్పించిన బిజెపి నేతలు



**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె శ్రీ పొట్టి శ్రీరాములు అమరజీవి స్మారక భవనంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్ని మండల బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి మండల అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, బంతోని, పీట్ల ప్రత్యూషా, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఇంకా స్మారక భవనంలో స్థానిక ఆర్యవైశ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

## బోగోలు బిట్-3 సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు



**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త** బోగోలు బిట్-3 సచివాలయంలో గురువారం ఇవోపిఆర్డి శ్రీదేవి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, సచివాలయంలో సిబ్బంది హాజరును, చెంచులక్ష్మీపురంలో శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుస్థితిలో వున్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించి మరమ్మతులకోసం నివేదికను తయారు చేస్తామని తెలిపారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలంటు ఆందోళన



**సంగం మార్చి 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోన ధాన్యం కొనుగోలు చేయాలంటు తహసిల్దారు కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకులు, టిడిపి నాయకులు ఆందోళన నిర్వహించారు. డిప్యూటి తహసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. రెండో రోజులలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించకుంటే ఉద్యమాలకు సిద్దమౌతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, జెండాదిబ్బ వేణుబాలు, ఉక్కాల శ్రీనివాసులు, బాపన రఘురామయ్య, మెట్టు విజయకృష్ణారెడ్డి, నియోజకవర్గ మహిళా నాయకురాలు మంజుల తదితరులు పాల్గోన్నారు.

## సంగంలో ఘనంగా అమరజీవి జయంతి



**సంగం మార్చి 16 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవతరణకు పాటుపడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయుడని ఆర్యవైశ్యనాయకులు, రెవిన్యూ అధికారులు కొనియాడారు. అమరజీవి జయంతి సందర్బంగా తహసిల్దారు కార్యాలయం వద్ద అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకును కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన మహానీయుడు అమరజీవి అని వారు కొనియాడారు.. ఇలాంటి మహనీయుల్ని నేటి తరం వారు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యనాయకులు , రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు .

## జనసేన ఆవిర్బావ సభకు తరలివచ్చిన జనసైనికులకు కృతజ్ఞతలు



**కావలి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త** జనసేన పార్టీ 10వ ఆవిర్బావ సభకు మచిలీపట్నానికి విచ్చేసి సభను జయప్రదం చేసిన కావలి నియోజవర్గంలోని జనసైనికులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ అళ హరి సుధాకర్ తెలిపారు. ఆవిర్బావ సభకు వంద ఎకరాలు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు తెలియజేశారు. ఇంతవరకు ఏ పార్టీకి లేనంత ప్రజాదరణ కల్గిన పవన్కళ్యాణ్ కోసం వచ్చిన అశేషజనం ఎటూ కదలకుండా సభ పూర్తయ్యేంత వరకు వున్న లక్షలాది ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభకు వచ్చిన ప్రజలను చూసి రాబోవు రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని వైసిపి గుండెల్లో రైళ్లు పరిగెత్తి వైసిపి కుక్కలు బయటకు వచ్చి పిచ్చిపట్టి మొరుగుతున్నాయని తెలిపారు. మొరిగే కుక్కలు మొరిగి మొరిగి సొమ్మసిల్లి పడిపోవాలే కాని పవన్కళ్యాణ్ ముఖ్యమంత్రి అవడం ఎవరూ ఆపలేరని తెలిపారు. కావలి నియోజకవర్గంలో కూడా జనసేన పార్టీ గెలిచి తీరుతుందని తెలిపారు. త్వరలో నాగబాబు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా కావలికి విచ్చేయనున్నారని తెలిపారు. అలాగే జనసేనాని కూడా వారాహిలో కావలిలో పర్యటించనున్నారని తెలిపారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగశీలి అమరజీవి



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు జీవితం అనుభవించిన స్వాతంత్ర సమరయోధుడు, ఆదర్శ గాంధేయవాది స్వర్గీయ పొట్టి శ్రీరాములు అని డాక్టర్ రామ్సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్రెడ్డి కొనియాడారు. కావలి పట్టణ ఇందిరానగర్ డాక్టర్ ఎస్ఆర్కె మున్సిపల్ యుపి పాఠశాల ఆవరణలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో దొడ్ల మనోహర్రెడ్డి మాట్లాడారు. పలువురికి అమరజీవి ఆదర్శప్రాయుడన్నారు. అలుపెరగని సంఘ సేవకుడు అమరజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారుడు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని మద్రాసు నగరంలో ఆమరణ నిరాహారదీక్ష చేసి అశువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగువారికి ఆరాధ్యదైవమైన అమరజీవికి భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**ఆత్మకూరు, మార్చి16ప్రభాతవార్త:** అమరవీరుడు శ్రీపొట్టిశ్రీరాములు జయంతిసందర్భంగా ఆత్మకూరు సత్రం సెంటర్లో గురువారం పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ డాక్టర్ కె.శ్రావణ్కుమార్, ఆత్మకూరు సిండికేట్ పార్మర్స్ సొసైటీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్కుమార్రెడ్డి, వైసిపి నాయకులు నవీన్కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుధీర్, ఆర్యవైశ్య సంఘం పెద్దలు , సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు పొట్టిశ్రీరాములు సేవలను కీర్తిస్తూ నివాళులర్పించారు. అనంతరం పొట్టిశ్రీరాములు అమర్రహే అంటూ నినాదాలుచేశారు. పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు ఈసందర్భంగా పేర్కొన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.

## వైయస్సార్ భీమానగదు అందించిన కోఆప్షన్ నెంబర్



**ఉలవపాడు, మార్చి16, ప్రభాతవార్త** ఉలవపాడు సచివాయలం 2 పరిధిలోని కొత్తూరు మసీదు సెంటర్కు చెందిన అబ్దుల్ అజీజ్ ఈ నెల 13వ తేదీసోమవారం సాయంత్రం 4గంటలకు గుండెపోటుతో మరణించా డు. మట్టి ఖర్చుల నిమిత్తం వైయస్సార్ భీమా పథకం ద్వారా అబ్దుల్ అజీజ్ భార్య ఖాధరున్నిసాకు గురువారం 10వేల రూపాయల నగదును మండల కోఆప్షన్నెంబర్ షేక్.ఖాధర్బాషా చేతులమీదుగా అందించారు. ఉలవపాడు సచివాలయం2 కార్యదర్శి అజ య్బాబు, సంక్షేమ విద్యసహాయకులు గోపికృష్ణ పాల్గొ న్నారు.

## తెలుగువారి కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** తెలుగువారి కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలుగుదేశం పార్టీ నేతలు కొనియాడారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు గురువారం అమరజీవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్బాబు, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, టిడిపి వైశ్య నేతలు కటకం రాము, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కోట రమేష్, చవల మురళికృష్ణ, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, టిడిపి నేతలు కావేటి చినకోటయ్య, మంచాల ప్రసాద్, చలంచర్ల రాజా, కొల్లూరు అశ్వని, రాధమ్మ, కట్టమూరు శ్రీదేవి, సుప్రజ, గుంటుపల్లి నాగేశ్వరరావు, మక్కిన హరిబాబు, జంపాని ప్రసాద్, వెలుగు మోహన్, సింగమనేని హరిబాబు, నల్లమోతు శ్రీనివాసులు, పఠాన్ అమీర్ఖాన్, తుమ్మల హరీష్, గొట్టిపాటి రాము, పులివర్తి రవీంద్ర, కోవూరు వెంకట నారాయణ, తలపల రమణ, బోట్ల వేణు, గంగినేని సురేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు. మద్రాసు ప్రెసిడెన్సీలో మనమందరం మద్రాసీయులుగా పిలవడేవారమన్నారు. తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు కావాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి అన్నారు. తెలుగు వారు ఐక్యమత్యంగా వుండాలని పొట్టి శ్రీరాములు ఆకాంక్షించారన్నారు. అయితే సియం జగన్మోహన్రెడ్డి మాత్రం రాజధాని పేరుతో ప్రాంతాలను విభజించి తగాదాలు పెడుతున్నాడన్నారు. ప్రాంతీయ విబేదాలు సృష్టిస్తున్నాడన్నారు. ప్రాంతీయ విభేదాలను జగన్రెడ్డి సృష్టిస్తూ అమరజీవి త్యాగాలను తొక్కడం బాధాకరమన్నారు. ఆయన ఆశయాల బాటలో పయనించాలన్నారు. జోహార్ పొట్టి శ్రీరాములు, అమర్రహే పొట్టి శ్రీరాములు అంటూ నినాదాలు చేశారు.

## మూడవరోజు బహుజనుల చైతన్య రధయాత్ర



**రాపూరు, మార్చి16ప్రభాతవార్త** బహుజనుల చైతన్య రధయాత్ర కార్యక్రమం మూడవ రోజైన గురువారం కూడా రాపూరు మండలంలో నిర్వహించారు. ఇందులో బాగాంగా రావిగుంటపల్లి, పులిగిలపాడు, చేర్లోపల్లి, జోరేపల్లి గ్రామాలతో పాటు సైదాపురం మండలంలోని మర్లపూడిగ్రామంలో ఈ యాత్ర నిర్వహించారు. సం ఘం జాతియ ఉపాధ్యక్షుడు వేగూరు విజయ కుమార్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో రాష్ట జనరల్ సెక్రటరీ వేగూరు అరుణమ్మ, జిల్లా ఎస్టీ మహిళా ఆధ్యక్షురాలు కుమారి, మండలాధ్యక్షులుకనుపూరు కోటి, కార్యదర్శి శేషం నాగరాజు, జనరల్ సెక్రటరీ పాలెపు దయాకర్, రమేష్, కనుపూరు మస్తాన్, శీను, వేణుగోపాల్ తదితరులున్నారు.

## పియండిఎస్ విత్తనాల చల్లడం వల్ల బహుళ ప్రయోజనాల ర్యాలీ



**కావలి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త** 30 రకాల పియండిఎస్(ప్రీమోన్సూన్, డ్రై, సోయింగ్) విత్తనాలు చల్లడం వల్ల బహుళ ప్రయోజనాలపై కావలిరూరల్ మండలం రాజువారిచింతలపాళెం గ్రామంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రామ సర్పంచ్ పి.రాజేంద్ర, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాలకొండయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాధం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అరంతరం సర్పంచ్ పి.రాజేంద్ర మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు తప్పనిసరిగా 30 రకాల నవధాన్యాలు చల్లుకోవాలన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాలకొండయ్య మాట్లాడుతూ వరి పంట కోత కోసి ముందుగా పొలంలో ఈ నవధాన్యాలు చల్లడం వల్ల భూమిలో వేరు వ్యవస్థ బాగా ఏర్పడి భూమి గుల్ల బారుతుందని దీనివల్ల ప్రధాన పంటలో దిగుబడి పెరుతుందన్నారు. అనంతరం గ్రామంలో స్కూలు పిల్లలతో, రైతులు, మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. సిసి విజయమ్మ, వివోఎ ప్రసన్నకుమారి, వివోవోబి కొండమ్మ, అంగన్వాడీ టీచర్ నిర్మల, ప్రాజెక్టు సిబ్బంది కళావతి, పున్నారావు, గౌస్జాన్, శ్రీహరి, శ్రీను, రమేష్, మాధవ్, పురుషోత్తం, బి.శ్రీనివాసులు, లక్ష్మీ, నాగేంద్ర, జగదీష్, మాల్యాద్రి, ప్రభాకర్, కిషోర్, మహేంద్ర, రమణమూర్తి, కిరణ్మయి పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**అనంతసాగరం, మార్చి16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది , ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ శివశంకర్రావ్



**ఆత్మకూరు, మార్చి16ప్రభాతవార్త:** ఆత్మకూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో తీవ్ర జ్వరంతో పరిక్ష వ్రా స్తున్న స్రవంతి అనే ఇంటర్ ద్వితీయ సంవత్రం విద్యార్థిని సృహ తప్పి పరిక్షా కేంద్రంలో కుప్ప కూలి పోయింది. దీంతో అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే ఎస్ఐ శివశంకర్రావుకు సమాచారం అందించారు. పరిక్షా కేంద్రానికి సమీపంలో ఉన్న ఆత్మకూరు ఎస్ఐ శివశంకర్రావ్ హుటాహుటిన పరి క్షాకేంద్రం వద్దకు చేరుకున్నారు. స ృహకోల్పోయిన విద్యార్థిని అక్కడే ఉన్న పాఠశాల సిబ్బందితో కలసి తమ పోలీసు వాహనంలోనే దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించి తిరిగి పరిక్షా కేంద్రంలో వదలి ఎస్ఐ తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో పరిక్షాకంఏద్రంలోని ఉపాధ్యాయులు, విషయం తెలుసుకొని పరిక్షా కేంద్రం వద్దకు వచ్చిన విద్యార్థిని తల్లి రమణమ్మ ఎస్ఐకి ధన్యవాదాలు తెలిపారు. విషయం తెలిసి పరిక్షాకేంద్రం వద్దకు చేరుకొని విద్యార్థిని పరిక్షించిన అర్బన్ వైద్యశాల వైద్యురాలు సల్మా, పరిక్షాకేంద్రంలో పరిక్షలు రాస్తున్న విద్యార్థులకు ఏవైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అక్కడే ఉన్న పోలీస్ సిబ్బందికి ఎస్ఐ సూచించారు. విద్యార్థిని వైద్యశాలలోచ ఇకిత్స చేయించే సమయంలో చికిత్స ఖర్చులు కూడా ఎస్ఐ శివశంకర్ రావ్ అందించి మానవత్వం చాటుకున్నారు.

## అంగన్వాడీ సెంటర్లలో అమరజీవి జయంతి



**ఉదయగిరి మార్చి 16 ప్రభాతవార్త** ప్రతే ్యక తెలుగురాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉదయగిరిలోని కోళ్ళ వీది అంగన్వాడీ సెంటర్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతే ్యక తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. అదే విధంగా కుర్రపల్లి, బోడబండ, శకునాల పల్లి, బండగానిపల్లి, వడ్డిపాళెం, గండిపాళెం, గుడినరవ, సున్నం వారి చింతల, పలు అంగన్వాడీ కేంద్రాలలోని అమరజీవి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోళ్ళ వీధి అంగన్వాడీ కార్యకర్త ప్రమీల, మహిళా సంరక్షణాధికారి మెహరాజ్, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర కాలేజీలో 2023 కరపత్రాల ఆవిష్కరణ



**కొడవలూరు మార్చి 16 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం 2023 సంవత్స రమునకుగాను నూతన కరపత్రములను కళాశాల చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడుచే ఆవిష్కరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్బాబు, 22-23 విద్యా సంవత్స రంనకు ఉద్యోగనియామక వివరములను, కోర్సు వివరములు, కాలేజి యొక్క ఆవశ్యకతను మరియు విద్యా, ఉపాధి అవకాశాలును కరపత్రంలో ప్రచురించబడినది అని తెలియజేశారు. డైరెక్టర్ ఫైనాన్స్ జ్యోతి చంద్రమౌళి, వివిధ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగాధిపతి పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

**వింజమూరు, మార్చి16ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుభాష మాట్లాడేవారికి ప్రత్యేకరాష్ట్రం ఉండాలని పొట్టిశ్రీరాములు భావించి అందుకోసం తీవ్ర ప్రయత్నం చేశారన్నారు. ఆయన ప్రయత్నం నెరవేరేందుకు చేసి ప్రయత్నంలో భాగంగా ఆమరణ నిరాహారదీక్ష చేసి చివరికి ప్రాణత్యాగం చేసిన త్యాగధనుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రజలు కలసికట్టుగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంపిడిఒ జహీర్, ఎంఇఒ, వెలుగు, ఉపాదిహామీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ  ్యసంఘం ఆధ్వర్యంలో గురువారం పొట్టిశ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘంనగా నిర్వహించారు. స్థానిక ఆత్మకూరుబస్టాం డుసెంటర్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి సంఘ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పాల్గొని మాట్లాడారు. మనిషి తన కుటుంబం కోసం మాత్రమే కష్ట పడితే మనిషి అవుతాడని, అదేసమాజం కోసం కష్టడితేనే అమరులు అవుతారని, సమాజం కోసం, ఆశయం కోసం కష్టపడి ప్రాణాలను వదిలాడు కనుకనే పొటి శ్రీరాములు అమరజీవి అయ్యారన్నారు. ఆయన ఆత్మత్యాగంతో తొలి బాషా ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా ఆంధ్రా ఏర్పడిందన్నారు. 58రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలను త్యాగం చేసిన పొట్టిశ్రీరాములు నేటి తరాలకు ఆదర్శప్రాయులన్నారు. యువత ఆయన ఆశయ సాధనకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా విభాగం, యువజన విభాగం, వాసవిసేవాదళ్, రాష్ట్ర ఆర్బన్ ఆర్యవైశ్యసంఘం నాయకులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గుండ్లపల్లి పద మ్మప్రియ,కార్యదర్శి వాయుగుండ్ల సుప్రియ, బైసాని జ్యోతి ప్రసాద్ ,బైసాని పార్ధసారధి, శ్రీరామ్ సురేష్, సున్నా రమేష్, పైడా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు గురువారం ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నగరంలోని స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు రాష్ట్ర సాధనకోసం 58రోజులు ఆర మణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా యువత పయనించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ జనసేనను ఆదరించాలని ఆయన కోరారు. నాయకులు మీదూరు వరకుమార్, అక్కిశెట్టి శ్రీధర్, దాసరి మాధురి, అజయ్‌బాబు, కరం, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి భారతరత్న అవార్డు ప్రకటించాలి



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** తెలుగు వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అందజేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని కావలి వైసిపి వైశ్య నేతలు డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కావలి ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి, ట్రంకురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి గురువారం వైసిపి వైశ్య నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నేత, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, వైసిపి వైశ్య నేతలు డాక్టర్ మనోహర్‌బాబు, తిరివీధి ప్రసాద్, కనమర్లపూడి వెంకట నారాయణ, నల్లూరు వెంకట రమేష్, ఒడుగంటి రామకృష్ణ, కుడవ, బంగారు వ్యాపారస్తులు ముప్పల మల్లికార్జున, మహంకాళి శివకుమార్, కనమర్లపూడి ప్రసాదరావు, వైసిపి నేతలు మండలి వెంకట కృష్ణారావు, నాగాచారి, దళిత నేత కుందుర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్న తెలుగు రాష్ట్రాన్ని వేరు చేసి ఆంధ్రుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కట్టబెట్టేందుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అశువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలిపారు.పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాల బాటలో అందరు పయనించాలన్నారు.

## గిరిజన కాలనీలో అమరజీవి జయంతికి పేదలకు సరుకులు పంపిణీ

**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** వాసవి వనితా క్లబ్ కావలి లెజెండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో గురువారం కావలిరూరల్ గిరిజన కాలనీలో అమరజీవి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గిరిజనుల మధ్య అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతిని పురస్కరించుకొని గిరిజన కాలనీలోని వృద్ధులకు బట్టలు, భోజనం, బియ్యం, పలసరుకులు అందజేశారు. మంచంలో వున్న వృద్ధుడికి డైపర్స్, మందులకు నగదు అందజేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన అమరజీవి జయంతి వేడుకలను పేదలు, గిరిజనుల మధ్య నిర్వహించడం ఎంతో సంతోషం వుందని అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి తెలిపారు. అమరజీవి త్యాగశీలి, గొప్పతనాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉన్నమాని హేమలత, ట్రెజరర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అమరా విజయ, జాయింట్ కార్యదర్శి అమరా కామాక్షి, సభ్యులు పానుగంటి నీరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యాప్‌ల గురించి అవగాహన కల్పించిన ఎంపిడిఒ

**ఉదయగిరి మార్చి 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తిరుమలాపురం సచివాలయాన్ని ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించిన ఆయన ఎస్‌డిజి సర్వేను ,సిఆర్‌ఆర్ యాప్ గురించి పురోగతిని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు.ఆయుష్మాన్‌భవ సర్వేని అతిత్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ప్రతి పంచాయితీలో ఇంటి పన్ను వందశాతం పూర్తి చేయాలని గ్రామ పంచాయితీ కరెంటు చార్జిలు పూర్తిగా సిఎఫ్‌ఎంఎస్‌దా ్వరా బిల్లులు జనరేట్ చేసి చెల్లింపులు చేయాలని కోరారు. అంతేకాకుండా షేడ్ దగ్గర వర్మికంపోష్టును తయారుచేసి గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూర్చాలని పంచాయితీకార్యదర్శిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు,సచివాలయ సిబ్బంది గాజుల ఇమ్రాన్ పాల్గొన్నారు.

## ఇ-క్రాప్‌ను బుకింగ్‌ను సరిచూసుకోండి

**చేజర్ల,మార్చి16ప్రభాతవార్త:** మండలంలోని రైతులు 2022-23రబీసీజన్‌లో సాగుచేసిన పంటలను ఇ-క్రాప్ బుకింగ్ చేశారో లేదో అన్న విషయమై సంబంధిత సచివాలయాల్లో సరిచూసుకోవాలని చేజర్ల మండల వ్యవసాయాధికారి శశిధర్ పేర్కొన్నారు. రైతు భరోసాకేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం రైతుల వివరాలను ప్రదర్శించారన్నారు. రైతులు ఆయా గ్రామాల్లోని రైతుభరోసాకేంద్రాలకు వెళ్ళి జాబితాలో ఏవైనా పొరపాట్లు దొర్లి ఉంటే విషయాన్ని అక్కడే ఉన్న వివిఎలకు తెలియజేయాలని ఆయన సూచించారు . శుక్రవారం సాయంత్రం లోగా తప్పులను సరిచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని మండలంలోని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## డిప్యూటి సిఎంని కలిసిన ప్రసన్న,గొల్లపల్లి



**కోవూరు మార్చి 16 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్ధ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి ,ఎక్సైజ్ శాఖా మంత్రి కె నారాయణ స్వామిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినిని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్ధ చైర్మన్ గొల్లపల్లి విజయ కు మార్ కలిసి అభినందనలు తెలిపారు. వారితో పాటు డిసి ఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, అప్కోప్ చైర్మన్ కొం దూరు అనీల్‌బాబు ఉన్నారు.

## మద్యం ఖాళీబాటిళ్ళు దారిలో వేశారు...ప్రశ్నించినందుకు దాడిచేశారు



జలదంకి,మార్చి16,ప్రభాతవార్తఃమద్యం సేవించి ఖాళీ బాటిళ్ళు నలుగురు తిరిగే దారిలోవేశారు.రాత్రిళ్ళు కనపడక తొక్కితే గాయాలు అవుతాయని ఒకప్రక్కన కుప్పగవేసి ఇదేమని ప్రశ్నించినందుకు వృద్దు లమనికూడా చూడకుండ దాడిచేసి గాయపరచి మాపైనే కేసునమోదు చేయించి మమ్ములను గోడు మనిపిస్తున్నారని బాదితులు బావురుమన్నారు.ఈఘటన జలదంకి మండలం కృష్ణాపాడులో గతవారం రోజులక్రిత చోటుచేసుకుంది.న్యాయంజరగక తమదీనస్థితిని బాదిత ముదుసలి దంపతులు శుక్రవారం తమ నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి జరిగిన అన్యాయాన్నిగూర్చి ఏకరువుపెట్టారు.గ్రామానికి చెందిన వేలమూరి సాంబశివారెడ్డి,అరుణావతి దంపతులు స్ధానిక తూర్పు వీధిలో నివాసముంటున్నారు.ప్రక్కింటి మహేష్,ఆయన ఫ్రెండ్స్ రోజూమద్యంసేవించి బాటిళ్ళు వీదిలో పడవేసి ఇబ్బంది పెట్టేవారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇకలాభంలేదని వాటిని ఆవీధిలోనే ఒకమూలనవేయవలసి వచ్చిందని తెలిపారు.అయితే అదినచ్చని మహేష్ వారి బందువులతో పదవతేదిరాత్రి ఇంటిమీదకువిచ్చి మీకెంతధైర్యమంటూ మామీద విరుచుకుపడ్డారని ఆసందర్బంలో మేమెంత వేడుకున్నా కనికరించకుండా కర్రలు,చేతులతో మోది రక్తగా యాలు చేశారని విచారంవ్యక్తంచేశారు.అంతట జలదంకి పోలీస్‌స్టేషన్‌కువెళ్ళి జరిగిన దాడిగూర్చి వివరించగ వారు కావలి ఏరియావైద్య శాలకు వెళ్ళమని సూసించారని తెలి పారు.అంతటతాము ఆసుపత్రికి వెళ్ళామని అయితే వైద్యశాలలో విధులలోవున్న మహేష్‌బంధువైన నర్సు వెంకటలక్ష్మి తమను దగ్గరికికూడా రానివ్వకుండ కనీసం డాక్టర్‌వచ్చి చూడనివ్వకుండా బయటకు పంపించివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు.అనంతరం తాము నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళామని అక్కడవారు పరీక్షించి వైద్యసేవ లందించారని చెప్పారు.ఆసుపత్రికి అక్కడి పోలీసులువచ్చి తమ స్టేట్‌మెంట్ నమోదుచేసి జలదంకి పోలీస్‌స్టేషన్‌కు సమాచారమిచ్చారని తెలిపారు.తీరాచూస్తే తమపైనే కేసునమోదైవుందని పోలీసులు స్టేషన్‌కు రమ్మంటున్నారని వారు విచారంవ్యక్తంచేశారు.ఇంత అన్యాయం ఎక్కడాలేదని దెబ్బలుతగిలిన తమపై కేసు ఎలానమోదైందని పాపం వారు కన్నీళ్ళుపెట్టుకున్నారు.ఇప్పటికైనా పైఅధికారులు కలుగజేసుకొని తమపై అకారణంగ దాడిచేసి గాయపరచిన మహేష్, వాకా.కొండారెడ్డి,మనోహర్,సుశీల,విజయలపై తగుచర్యలు తీసుకొని న్యాయంచేయాలని వారు వేడుకున్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఘనంగా అమరజీవి జయంతి



**ఉదయగిరి మార్చి 16 ప్రభాతవార్త** ఉదయగిరిలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో గురువారం నాడు శ్రీపొట్టి శ్రీరాములు జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కరుణసాగర్ శ్రీపొట్టి శ్రీరాములు గురించి ఆయన సేవలు గురించి కొనియాడారు. 123 వ జయంతి సందర్బంగా ఆయన చేసిన ప్రాణత్యాగాన్ని ఆమరణ నిరాహారదీక్ష ఫలితంగా ఆంధ్రరాష్ట్రం అవతరించందని తెలిపారు. కళాశాల విద్యార్ధి కార్యకలాపాల కార్యనిర్వ హణాధికారి డాక్టర్ టి.గోపికృష్ణా, అధ్యాపక,అధ్యాపకేతర, సహాయ సిబ్బంది విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

## టూరిస్ట్ పోలీస్ స్కీమ్ లక్ష్యాలపై ప్రశ్నించిన ఎంపీ



**నెల్లూరు(హరనాధపురం),మార్చి16,ప్రభాతవార్త** ప్రతిపాదిత టూరిస్ట్ పోలీస్ స్కీమ్ లక్ష్యాలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రమంత్రిత్వ శాఖను ప్రశ్నించారు.పర్యాటక పోలీస్ స్టేషన్లు,ఇతర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కేంద్రం రాష్ట్రాలను,కేంద్ర పాలిత ప్రాంతాలను కోరిన వివరాలు తెలియజేయాలన్నారు.టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు నిర్వహిస్తున్న రాష్ట్రాల వివరాలు,విధి విధానాలు కేంద్రం అందించే సహాయం తదితర వివరాలు కోరారు.స్పందించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిపర్యాటకుల భద్రత రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని తెలిపారు.పర్యాటకులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించేందుకు కేంద్రం పూర్తిస్థాయిలో చర్యలను చేపట్టిందని తెలిపారు.అవాంఛనీయ పరిస్థితిని సమీక్షించడానికి,బాధిత పర్యాటకులకు పరిష్కారం అందించడానికి పటిష్టమైన లాఅండ్ ఆర్డర్ వ్యవస్థ ఉండాలని సూచించారు.ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక టూరిస్ట్ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేయాలని అడ్మినిస్ట్రేషన్‌లకు సిఫార్సు చేసామన్నారు.

## కాగులోపాడు సామిత్వాసర్వే



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కాగులుపాడు గ్రామంలో సామిత్వాసర్వేని సిఇఒ చిరంజీవి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఒ నరసింహరావు,విఒపిఆర్‌డి పెంచలశ్యా మ్,పంచాయితీ సెక్రటరీ అక్బర్‌సాహెబ్ ఉన్నారు.మండంలో పెనుబల్లి,కాగులుపాడు గ్రామాలు పైలేట్ ప్రాజక్టు తీసుకొని ఈ సర్వేని నిర్వహిస్తున్నట్లు సిఇఒ తెలిపారు.గ్రామంలో ప్రతి ఇంటిని కొలత వేసి వారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఈకార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు .ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## చిన్నారి వైద్యం కోసం చిట్టిచేతుల సాయం



**చేజర్ల, మార్చి16ప్రభాతవార్త:** చేజర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని సయ్యద్ సుహానాకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో దాతల సాయంకోసం వారి తల్లిదండ్రులు సయ్యద్ మస్తాన్‌బాషా-షబానా దంపతులు సహాయం అర్ధించారు.ఈ కోవలో భాగంగా విషయం తెలుసుకున్న లుంబినీ విద్యాలయ విద్యార్థులు 25వేల రూపాయల ఆర్ధికసాయాన్ని వారి తల్లిదండ్రులకు అందజేశారు. సుహానా తల్లిదండ్రులు కొద్దిపాటి పొలాన్ని అమ్మి 16లక్షలు వెచ్చించి వైద్యం అందించారు. ఆచిన్నారి ప్రస్తుతం కోలుకుంటుండడంతో మరో 10లక్షల వరకు అవసరమవుతుందని వైద్యులు సూచించడంతో సాయం చేసే చేతుల కోసం వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో తోటి బాలిక అనారోగ్యంతో బాధప డుతున్న విషయాన్ని తెలుసుకొని చేజర్ల ఉన్నతపాఠశాల విద్యార్థులు 80వేల రూపాయలు సహాయం చేశారు. గురువారం లుంబినీ విద్యార్థులు 25వేల రూపాయల విరాళాన్ని పోగు చేసి సుహానా వైద్యఖర్చుల కోసం వారి తల్లిదండ్రులకు అందజేశారు. క్రమశిక్షణ, చదువుతోపాటు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న మంచి ఆలోచన ఆ చిన్నారుల మనసులోకి రావడం , వచ్చిందే తడువుగా తాము దాచుకున్న కిడ్డీబ్యాంకుల నుంచి 25వేల రూపాయల విరాళాన్ని అందజేయడం చాలా గొప్ప విషయమని పలువురు ఆచిన్నారులను అభినందించారు. విద్యతోపాటు సమాజసేవ పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాల అధ్యాపక బృందానికి సుహానా తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ బిల్లుపాటి రమేష్ చేతులమీదుగా గురువారం సుహానా తల్లిదండ్రులకు అందజేశారు.

## పొట్టిశ్రీరాములు కు ఘనంగా నివాళులు



**వింజమూరు,మార్చి16ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన శ్రీపొట్టిశ్రీరాములు మహాపురుషుడని ఆయన మేనల్లుళ్ళు గునపూడి నర్శింహారావ్,హనుమంతురావ్, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యంలు పేర్కొన్నారు. గురువారం వింజమూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్థానిక సింధు డ్రసెస్ షాపునుండి పొట్టిశ్రీరాములు విగ్రహం వరకు గంగిశెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులతో భాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకున్నారు. ముందుగా పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గునపూడి నర్శింహారావ్ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన ఘనత పొట్టిశ్రీరాములుకే దక్కుతుందన్నారు .పొట్టిశ్రీరాములు 1901 మార్చి16న నెల్లూరుజిల్లాలోని పడమటిపాళెంలో జన్మించారన్నారు. మహాత్మాగాంధీ స్థాపించిన శబర్మతీ ఆశ్రమంలో పొట్టిశ్రీరాములు సేవలు చరిత్రాత్మకమైనదన్నారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తీభవించిన వ్యక్తి పొట్టిశ్రీరాములు అనా న్నరు. మద్రాసురాజధానిగా ఉండగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాన్ని మనసులో ఉంచుకొని నేటికీ చెక్కుచెదరని అభిమానం చూపడం మన ఆంధ్రుల నైజమన్నారు. ఈనాడు బులుసు సాంబమూర్తి ఇంట 56రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ప్రకటన చేసేంతవరకు దీక్ష వదలకుండా చివరికి ప్రాణత్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఘనత పొట్టిశ్రీరాములుకే దక్కుతుందన్నారు. వింజమూరు మండలంలో ఆర్యవైశ్యులు తమను గుర్తించుకొని ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయడం మర్చిపోలేనిదన్నారు.ఈకార్యక్రమంలో గంగిశెట్టి హజరత్తయ్య, రత్నయ్య, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు చవల సత్యనారాయణ, కాంగ్రెస్‌పార్టీ పిసిసి సభ్యులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, టిడిపి మండల మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొప్పర్తి వెంకటరమణయ్య, కటకం ప్రసన్నకుమార్, శిరీష డ్రసెస్ యజమాని రమేష్, కొండా వెంకటేశ్వర్లు, దేవత మధు, గంగిశెట్టి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పొట్టి రాములు జయంతి



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి16 ,ప్రభాతవార్త** అమరజీవి శ్రీ పొట్టి శ్రీ రాములు జయంతిని పురస్క రించుకుని కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో జయంతి కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు.శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కమీషనర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నగరపాల క సంస్థ వివిధ విభాగాల ఉన్నతా ధికారులు వారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని పలువురు ప్రశంసించారు.పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ హరిత తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డి కడిగిన ముత్యం



**నెల్లూరుటౌన్,మార్చి16ప్రభాతవార్త** వై.ఎస్.వివేకానంధ రెడ్డిని ఆయన అల్లుడు యర్రగంగి రెడ్డి హత్య చేయించారని , వైఎస్ అవినాష్ రెడ్డికి ఎలాంటిసంభందం లేదని కడప జిల్లా వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని బి.వి.నగర్ లోనిశ్రీరామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ కార్యలయం నందు ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా,అర్థికంగా నష్టపోతున్నవ్యక్తులు హత్య చేశారన్నారు. వై.ఎస్ వివేకానంద రెడ్డి అల్లుడు గంగి రెడ్డి హత్య చేసి టిడిపి నాయకులతో అవినాష్ రెడ్డి హత్య చేశారని నాటకాలు అడుతున్నారన్నారు. ఆస్తి గోడవల కారణంగానే హత్య చేశారన్నారు.నిజాన్ని అబద్దం చేయడం కోసం నాయకులు,వ్కవస్థలు దారుణంగా వ్యవహరిస్తున్నాయన్నారు. 99 శాతం అనుమానం వున్న వారిని వదిలేసి 1 శాతం అనుమానంవున్న వారిని సిభిఐ విచారించడం దారుణంగా వుందన్నారు. వివేకానంద రెడ్డిని హత్య చేయడం వల్ల అవినాష్ రెడ్డికి వచ్చే లాభం ఏమి లేదన్నారు. వివేకానంద రెడ్డిని కుటుంబసభ్యులు, దస్తగిరి, ఉమాశంకర్ రెడ్డి,యర్ర గంగి రెడ్డి కలసి హత్య చేశారన్నారు. సునీత భర్త, సునీత,టీ.డి.పి నాయకులు కలసి నాటకాలు ఆడారన్నారు. సీబిఐ హత్య చేసిన వారిని వదిలి నిజాయితీ అయినఅవినాష్ రెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. త్వరలోనే నిజాలు బయట పడతాయన్నారు. ఇప్పటి కైనా ప్రజలు అవినాష్ రెడ్డికి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎటువంటి సంభందం లేదని గుర్తించాలన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కొండాపురం, మార్చి 16 ప్రభాతవార్త** కొండాపురం మండలంలోని జెడ్పీ హైస్కూలులో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నిస్వార్ధ దేశభక్తుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకై బలిదానం చేసిన మహనీయుడని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీకి ప్రధాన అనుచరునిగా వుంటూ సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. హరిజనులను దేవాలయ ప్రవేశం చేయించేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్, రమణయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, వాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

**చేజర్ల,మార్చి16ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర సాధనకోసం తన ప్రాణాన్నే ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు గురువారం మండలంలోని పలు విద్యాలయాల్లోను , ప్రభుత్వ కార్యాలయాల్లోను ఘనంగా జరిగాయి. 1901మార్చి16న మద్రాస్ జార్జ్ టౌన్‌లో గురవయ్య-మహాలక్ష్మమ్మ దంప తులకు పొట్టిశ్రీరాములు జన్మించారు. అయితే మద్రాస్ ఉమ్మడిరాష్ట్రం నుంచి భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని తీవ్రంగా పోరాటం చేశాడు.ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లోను పాల్గొని జైలు శిక్ష అనుభవించాడు. ప్రత్యేక భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం 53రోజులపాటు ఆమరణనిరాహారదీక్ష చేప ట్టి తన ప్రాణాలను విడిచాడు. భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం ఆయన పోరాడడంతో నెల్లూరుజిల్లాకు ఆయన పేరును పెట్టారు. గురువారం చేజర్ల ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎన్.విజయలలిత ఆధ్వర్యంలోను, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోను, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలోను అమరజీవి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఆదూరుపల్లి బాలయోగి గురుకుల పాఠశాలలో ప్రిన్స్‌పాల్ భీమవరపు శైలజాకుమారి ఆధ్వర్యంలో అమరజీవి జయంతి కార్యక్రమాలు జరిగాయి. చేజర్ల బస్టాండ్ సెంటర్‌లోని అమరజీవి విగ్రహానికి ఎస్ఐ మరిడినాయుడు , చేజర్ల ఆర్యవైశ్యసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మరిడినాయుడు అమరజీవి త్యాగం గురించి కొనియాడారు .

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

నిడమనూరు, మార్చి 16 ప్రభాతవార్త


ప్రజాప్రతినిధులు, అధికారులు సమ న్వయంతో కలిసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపిపి బొల్లం జయమ్మ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సమావేశానికి పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గైర్హాజరు కావడంతో సభ నామమాత్రంగా జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరైతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిని మండల సభలో ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ ప్రమీల, వైస్ ఎంపిపి బైరెడ్డి




వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి యాదయ్య, ఇంచార్జి సాయి ప్రసాద్, ఏవో ముని కృష్ణయ్య, ఎంఈవో బాలు శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మీవెంకట్‌రెడ్డి, అండాలు, రాంబాబునాయుడు, నాగేంద్ర నారాయణ, సుగుణమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో వడగళ్ల వాన

మర్రిగూడ, మార్చి 16 ప్రభాతవార్త



ఈదురుగాలులు, వడగళ్లు, ఉరుములు, మెరుపులతో గురువారం మండ˘లాన్ని అతలాకుతలం చేసింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో మండలంలో భారీ వర్షం కురవడంతో పలు గ్రామాలు అత లాకుతలమయ్యాయి. పొట్టకొచ్చిన వరి పొలాలు, మామిడి, బత్తాయి, నిమ్మ తోటలు ధ్వంసం అయ్యాయి. ఏడాదిలో పత్తి పంట ధర లేకపోవడం, అకాల వర్షాల వల్ల పంటలు నాశనమవడంతో మండలం లోని రైతులు దిగాలు పడ్డారు. సంబంధిత అధికారులు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నివేదికలను తయారు చేసి నష్టపరిహారం అందించే విధంగడా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ

ఆలేరు, మార్చి 16, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో గత డిసెంబర్‌లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన లబ్ది దారులకు అద్దాలు అంద జేశామని సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అద్యక్షులు బోట్ల సంపత్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోట్ల సంతప్ సేవలను కొనియాడారు. 70 మందికి అద్దాల పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమిటీకారి కృష్ణ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేస్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు కల్లెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగాం ఉపేందర్‌రెడ్డి దంపతులకు సన్మానం

ఆలేరు, మార్చి 16, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామంలో మాల పోచమ్మ గుడి నిర్మాణానికి జనగాం ఉపేందర్‌రెడ్డి దంపతులు 1,20,000 రూపాయలు విరాళం అందజేసిన సందర్భంగా, గురువారం న నూతనంగా నిర్మించిన మాల పోచ్చమ్మ గుడి భాగంగా దంపతులను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని మనభోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామశాఖ అద్యక్షులు జైపాల్‌రెడ్డి, సరే బాలస్వామి, సూరి, బోమ్మెల్ల శ్రీను, గాజుల దశరథ, పిల్లలమర్రి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త



గుండెపోటుతో మృతి చెందిన రంగా నగేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. నగేష్ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకన్న, నర్రా మోహన్‌రెడ్డి, బట్టు ఐలేష్, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొల్లోజు శ్రీనివాస్, నీలకంఠ మహేష్, కొసనం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

మర్రిగూడ, మార్చి 16 ప్రభాతవార్త

మర్రిగూడ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి స్థలాన్ని కేటాయించినప్పటికీ నేటికీ నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం శోచనీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్‌మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థల సేకరణ పేరుతో అధికారులు మాదిగల కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే స్పందించి మంజూరైన మాదిగల కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

ఆత్మకూర్ఎస్, మార్చి 16, ప్రభాతవార్త:



ఆత్మకూర్ఎస్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ చెక్కల వీరభద్రం తండ్రి గారైన రామస్వామి ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులైనారు. గురువారం బొప్పారం గ్రామానికి వెళ్లిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి వీరభద్రం ఇంటికి వెళ్లి రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, ఎంపీపీ చంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి, మండల అద్యక్షులు తూడి నర్సింహరావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన నాయకునికి పరామర్శ

పెన్‌పహాడ్, మార్చి 16, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాపర్తి వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయన నివాసానికి వెళ్లిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు వెంకన్నను పరా మర్శించారు. ఆయన యోగ క్షేమాలు తీసుకున్నారు. వెంకన్న త్వరగా కోలు కోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు మండల పార్టీ అద్యక్షులు పోకల రాములు, చెన్ను రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి

మర్రిగూడ, మార్చి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లపంగి రత్నం శ్రీలతల కుమారుడు కిడ్నీ, లివర్, గుండె సంబంధిత వ్యాధులతో భాదపడుతూ హైద్రాబాద్‌లోని కొత్తపేట పారమిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. గత మూడు రోజులుగా పరిస్థితి విషమంగా ఉందని, లక్ష రూపాయలు చెల్లించాలని హాస్పిటల్ సిబ్బంది పేర్కొనడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారు డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉండగా గురు వారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చల్ల మల కృష్ణారెడ్డి హాస్పిటల్ ఫీజు మొత్తం చెల్లించి, భాదిత కుటుంబానికి మరో రూ.25 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సరిపంగి శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారది జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. గురువారం మండల పరిదిలోని సీతారాంపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగుతో పాటు ఇతర సంక్షేమ పథకాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.

## వలస కార్మికునికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త

బ్రతుకు తెరువుకోసం ముంబయికి వెళ్ళి వలస కార్మికునిగా జీవనం గడుపుతున్న ఈదులూరి వాసికి ఆర్థిక సహాయం చేసిన మహారాష్ట్ర నాయకులు. వివరాలలోకి వెళ్లగా ఈదులూరు వాసి చింత బాబు జీవనోపాధి కొరకు కార్మికునిగా ముంబైలోని మలాడ్ ఈస్ట్ అప్పాపాడ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. కానీ 3 రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలి ఈ ప్రాంతం మొత్తం కాలి బూడిదయ్యింది. విషయం తెలుసుకున్న అదాని ఎలెక్ట్రిసిటీ స్థానీయ లోకధికార్ సమితి కార్యదర్శులు మరియు స్థానీయ లోకాధికార్ మహాసంఘ్ ఉపాధ్యక్షుడు ప్రదీప్ బోర్కర్ వారికి రూ.3000 ఆర్థిఖ సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట సమితి కార్యదర్శి గోవింద్ గన్వే పాల్గొన్నారు.



## బిజెపి నాయకులపై కేసు నమోదు

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)

నార్కట్‌పల్లిలోని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఇంటిని ముట్టడి చేయడానికి యత్నించిన బిజెపి నాయకులను, మహిళా నాయకులను ఆందోళనలో పాల్గొన్న భాజపా నాయకులను నిలువరించి నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి ప్రయత్నించిన వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

## పుట్ట సాయికృష్ణను పరామర్శించిన ప్రభుత్వ విప్

ఆలేరు, మార్చి 16, (ప్రభాతవార్త):



ఆలేరు కేంద్రానికి చెందిన పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ కుమారుడు సాయికృష్ణ ఇటీవల బైక్‌పై నుండి కింద పడడంతో కాలు ఫ్యాక్చర్ కావడంతో హైదరాబాద్ శ్రీకర్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తుండడంతో ఈ విషయాన్ని తెలుసుకుని గురువారం ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట ఆలేరు మదర్‌డైరి చైర్మన్ లింగాల శేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## శివారెడ్డికి చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)



మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన గంట్ల శివారెడ్డి అనారోగ్య బారినపడి ఇంటివద్దనే చికిత్స పొందుతున్న ఆయనను చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)



రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన జక్కుల సరితకుఅత్యవసర చికిత్స కొరకు మంజూరు చేయించిన లక్ష రూపాయల ఎల్ఓసి పత్రాన్ని గురువారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సరిత కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో లబ్దిదారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎంపిపి

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)

మండలంలోని నెమ్మాని గ్రామంలో ఈదమ్మ తల్లి గుడిలో జరుగుతున్న ఉత్సవాలలో నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్రి యాదయ్య, వార్డు సభ్యులు లింగస్వామి, శ్రీధర్, గ్రామస్థులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమయిన వేలం పాట

### ఔత్సాహికులు,ఉద్యోగుల నుండి మంచి స్పందన

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్లు మరియు పాక్షిక నిర్మాణ గృహాలకు నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్యభవన్‌లో వేలంపాట గురువారం ప్రార ంభమయ్యింది.ఈ నెల 16 నుండి 18 వరకు నిర్వహించనున్న నాలుగవ విడత భౌతిక వేలంపాటలో ఔత్సాహికులు, ఉద్యోగుల నుండి మంచి స్పందన లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వం నుండి అందించే ఈ ప్లాట్లకు అన్ని వసతులు కల్పించి చిక్కులులేని మంచి ప్లాట్లను సొంతం చేసుకోవడానికి చాలా మంది పోటిపడుతున్నారు.మొత్తం 133 ఓపెన్ ప్లాట్లు మరియు 235 పాక్షిక నిర్మాణ గృహాలకుగాను తొలిరోజైన గురువారం 23 ఓపెన్ ప్లాట్లు, 3 పాక్షిక గృహాలను బిడ్డర్లు, ఉద్యోగులు కొనుగోలు చేశారు.వేలంపాటలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.దరఖాస్తు ఫారాలు, డిడిలు, సందేహాలను నివృత్తి చేయడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రభుత్వం అందిస్తున్న మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వేలంలో స్వంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు.ఇదివరకంటే కూడా గజానికి ప్రారంభ ధరను ప్రభుత్వం తగ్గించినట్లు ఆయన తెలిపారు.భవిష్యత్ పెట్టుబడులకు నివాసం కొరకు శ్రీవల్లి టౌన్ షిప్ ప్లాట్లు, గృహాలు ఎంతో అనుకూలమైనవని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, గృహనిర్మాణ పి.డి.రాజ్ కుమార్, సి.పి.ఓ బాల శౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిపై దాడి తగదు

### రాజకీయంగా ఎదుర్కోలేకే ఆరోపణలు -బైరెడ్డి

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)



నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను రాజకీయంగా ఎదుర్కోలేకే నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తెర వెనుక నాయకుడితో చిల్లమల్లర మాటలు మాట్లాడితే సహించబోమని నార్కట్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు.గురువారం బిజెపి నాయకులు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికి చేసిన యత్నాలపై ఆయన స్పందిస్తూ ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన ఆరోపణలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నకిరేకల్‌లో బిజెపి గెలిచే పరిస్థితి లేకనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని, నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు ఆయన వెంటే ఉంటారని అన్నారు.చిల్లర బుద్దులు మానుకోవాలని హెచ్చరించారు.

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గత వారం బిజెపి నాయకుల మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పోతెపాక సాంబయ్య డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.చిరుమర్తి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బిజెపి నాయకులు అన్నారు.రాబోయే రోజులలో గ్రామాలలో కూడా తిరగనివ్వమని వారు హెచ్చ రించారు. ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి క్షమాపణ చెప్పమని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ్మా, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న,మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ, యానాల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ గోపి, కూరెళ్ళ శ్రీను, పల్సా శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల గణేష్, తరాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేష్, రాపోలు సంతోష్, వివిధ మోర్చాల అధ్యక్షులు గంట్ల యాదగిరి రెడ్డి, వనం శంకర్, ఏర్పుల చిన్న, రాపోలు గాయత్రి, కన్నెబోయిన మహాలింగం, మల్లికార్జున్, అక్కెనపల్లి సత్తయ్య, రూపం సతీష్, జాల శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే చిరుమర్తి చేయూత

కట్టంగూర్, మార్చి 16 (ప్రభాతవార్త)



మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన అబ్బగోని పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వెంట జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుత్త సైదులు, నాయకులు ఊట్కూరి శంకర్, నకిరెకంటి నర్సింహ, ఎర్ర ఉపేందర్, గాదగోని శ్రీనివాస్, నాతి ప్రవీణ్‌కుమార్, రాజు, లింగయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

డిండి, మార్చి 16 (ప్రభాతవార్త)



డిండి వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం డిండి వాగు నుంచి గురువారం మధ్యాహ్నం ఇసుకను అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అందరూ సుభిక్షంగా ఉండాలి - వేముల

నార్కట్‌పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త)

నియోజకవర్గంలోని ప్రజలందరూ విద్యా, ఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని నెమ్మాని గ్రామంలో జరుగుతున్న ఈదమ్మ పండుగకు ఆయన హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఒర్సు వారి గుడికి, రూపాని వారి ఆలయానికి విరాళాలు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా మరియు మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుకొని ఉన్నతస్థాయికి చేరాలి...

**-ఆదర్శ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ వేదిక ప్రారంభం**

**-కళ వేదిక దాతను గండూరి మార్కేండయ్యను అభినందించిన**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్ కుమార్**

పెద్దఅడిశర్లపల్లి,మార్చి16,(ప్రభాతవార్త): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని, తరగతిలో ఉపాధ్యాయులు అందిస్తున్న పాఠాలను శ్రద్ధతో స్వీకరించి తమ కళలను సాకారం చేసుకొని తల్లిదండ్రులకు అండగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,మండలంలోని ఆదర్శ పాఠశాలలో గండూరి సునిత జ్ఞాపకార్థంగా నూతనంగా నిర్మించిన కళవేదికను ఆయన చేతుల మీదగా ప్రారంబించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు కళ వేదికపైన సంప్రదాయ నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు ఒకప్పటిలాగా లేవని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మన ఊరు-మన బడి వంటి పథకాలతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు, విద్యార్థులు ఉపాధ్యాయులు అందిస్తున్న వెలుగులను స్వీకరించి పట్టుదల,దృఢ సంకల్పంతో,క్రమశిక్షణతో చదివి భవిష్యత్ కళలను సాకారం చేసుకొని తల్లి





దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన విద్యార్థులకు సూచించారు.పాఠశాల అభివృద్ధి కోరకు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు, మన ఊరు-మన బడి క్రింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.మూడు సంవత్సరాల్లో ప్రతి పాఠశాలను బాగు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు, తెలంగాణలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ్మా, ఎంఈవో తరి రాములు, మార్కెట్ కమిటీ సభ్యులు యర్ర యాదగిరి, స్థానిక సర్పంచ్ నర్రావుల జయమ్మ లచ్చిరెడ్డి, పాఠశాల చైర్మన్ జిల్లా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రదానోప్యాయులు మల్లేష్, కళ వేదిక దాత గండూరి మార్కేండయ్య బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి తోటకూర పరమేష్, బీసీసెల్ మండల అధ్యక్షులు బోడ్డుపల్లి మహేందర్, మండల నాయకులు లచ్చిరెడ్డి, రంగారెడ్డి, మాద సూదకర్‌గౌడ్, శ్రీను కొండల్, కర్ణయ్య, శ్రీనివాసరెడ్డి, రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా ఎన్ని రోజులు ఈ నిరీక్షణ

గుర్రంపోడ్, మార్చి 16, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో గత 12 నెలలుగా సెల్‌ఫోన్స్‌ల సిగ్నల్స్ లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉన్న సెల్ టవర్ గ్రామం మధ్యలో ఉండటం వల్ల దాని రేడియేషన్ వల్ల కొన్ని కుటుంబాలలో చిన్న పిల్లలకు అంగవైకల్యం సమస్యలు ఏర్పడడం వల్ల గ్రామ ప్రజలు అందరూ కలిసి సెల్ టవర్‌ను తీసివేయడం జరిగింది. గత ఐదు నెలల క్రితం ఎయిర్టెల్ సంస్థ వాళ్ళు గ్రామానికి దూరంగా ఉన్న రైతు వద్ద వ్యవసాయ స్థలాన్ని లీజుకు తీసుకొని అందులో టవర్ నిర్మాణం ఏర్పాటు చేశారు. కానీ ఇంత వరకు సిగ్నల్స్ ఓపెన్ చేయడం లేదు. ప్రస్తుతం మానవ జీవన వ్యవహార శైలీలో ఇది ఒక ముఖ్యమైనదిగా దీని వినియోగం పెరిగింది. సిగ్నల్స్ ఓపెన్ చేయకపోవడానికి గల కారణాలు కూడా తెలియజేయటం లేదు. ఏమైనా ఎమర్జెన్సీ ఉండి ఫోన్ చేయాలనుకున్న ప్రజలు రోడ్ల మీదకి వచ్చి ఫోన్లు చేసుకోవాల్సి వస్తుంది. వారి ఇండ్లలో ఉంటే ఫోన్ సిగ్నల్ కలవటం లేదు. ఈ విధముగా పాల్వాయి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**-కొండరెడ్డిచెరువు, పాముకుంట, రాజాపేటలో పోస్టర్‌ల ఆవిష్కరణ**

రాజాపేట ప్రభాతవార్త: భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) రాష్ట్ర 9వ మహాసభలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో మార్చి 25,26,27న జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రాజాపేట మండలం కొండ్రెడ్డిచెరువు, పాముకుంట, రాజాపేట మండల కేంద్రంలో గురువారం మహాసభల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కాకల్ల కనకయ్య, రంగ కనకయ్యలు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇష్టా శ్రేణులు, నాయకత్వంతో పాటు




రాష్ట్రంలోని కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, తోకల నర్సింహులు, నాయిని మైసయ్య, కర్రె బాలయ్య, కన్నెబోయిన జహంగీర్, గొడుగు నాగయ్య, బుగ్గ నర్సింహులు, ఎమ్మ బాలరాజు, దోమల అంజి బాయ్, గజం కృష్ణయ్య, గుర్రం మల్లేష్, గిడుగు కరుణాకర్, గొడుగు కిషన్, పురం బాలయ్య, గొడుగు మల్లేష్, మాచర్ల కన్నయ్య, ససుని రాజు, నాయిని, చిన్న రాజు, పాముల మల్లేష్, ఉఛంతల కనకయ్య, ఉప్పరి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమి ఆక్రమణదారుల నుంచి రక్షించాలి

**-కలెక్టరేట్ ముందు బాధితుల ఆందోళన**

రాజాపేట ప్రభాతవార్త:





మండలంలోని చల్లూరు గ్రామంలో 322వ సర్వే నెంబర్‌లో 6.20 గుంటల భూమి 1940లో రాజాపేట రాణి జానకి వెంకటమ్మ భర్త రాజేశ్వరరావు వద్ద కొనుగోలు చేశామని, ప్రస్తుతం కొందరు రియల్ ఎస్టేట్ దారులు రెవెన్యూ అధికారులు తప్పుడు ధృవపత్రాలు చూపించి దళితుల భూమిని ఆక్రమించుకునేందుకు పట్టా మార్పిడి చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చల్లూరు దళితులు, రైతులు ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా అధికారులు, మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు చల్లూరు దళితులకు న్యాయం చేయాలని పట్టా వేసి చేయాలలి కోరారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన వారిలో బడే పెంటయ్య, ఎర్ర స్వామి, బడే మైసయ్య, రమేష్, ఎల్లయ్య, బిక్షపతి, బాలయ్య, ఆంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

## అరుట్ల ఫౌండేషన్ ద్వారా చేతి కర్రల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవిల మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వారి కోడలు సుశీల దేవి దాదాపు 190మంది వయోవృద్ధులకు ఆసరా చేతి కర్రలు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, మాజీ ఎంపీటీసీ భోగ హరినాద్, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి చిగుళ్లలింగం,మూల రాములు, మంత్రాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

తిప్పర్తి, మార్చి 16, (ప్రభాతవార్త): పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన పేరపాక సురేందర్ 14.03.2023 తేదిన తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో తన ఇంట్లో నుండి బయటకు వెళ్లి గురువారం రోజున ఎర్రకుంట చెరువులో తేలాడుతుండగా గ్రామస్తులు సమాచారం అందించగా మృతుడి బావ అయిన కదిరి వీరేందర్ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వాస ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి,16 మార్చి,(ప్రభాతవార్త):




ఐకెపి వివోఏల సమఎస్యలు పరిష్కరించకుంటే తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని సిఐటియు వివోఏల అధ్యక్షుడు మండ జంగయ్య అన్నారు. సిఐటియు పిలుపుమేరకు మండల వివోఏలు గురువారం చింతపల్లి మండల సమాఖ్య కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాడు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులగా గుర్తించాలని, 10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా , ఐడికార్డులు తదితర డిమాండ్‌లు పరిష్కరించాలన్నారు. వివోఏల టోకెన్ సమ్మె ఈ నెల 18వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వివోఏలు నిర్మల, మంజుల, గీత, అనిత, సరిత, పుష్ప, నిర్మల, మంజుల, విజయరాణి, మేఘమాల, కవిత,జ్యోతి,సుకన్య, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో ఐదో వార్డులో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన మల్లయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య గురువారం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కిలోల బియ్యాన్ని ఐదవ వార్డు యూత్ ఆర్గనైజర్ అధ్యక్షులు శివ యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, యాదగిరిగుట్ట మైనార్టీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ మహమ్మద్, బీర్ల ఐలయ్య యువసేన యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గుండు నరసింహా గౌడ్, పబ్బాల వెంకటేష్, యాదగిరిగుట్ట అసంఘటితక కార్మికుల మైనార్టీ టౌన్ అధ్యక్షులు హుస్సేన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలలో రాతే ముఖ్యం

**అందమైన రాతతోనే అధిక మార్కులు**

**రైటింగ్ బాగుంటే మార్కులు మన వెంటే**

**అందమైన రైటింగ్ ప్రాక్టీస్‌తోనే సాధ్యం**

ప్రభాతవార్త - నల్లగొండ

పదవ తరగతి పరీక్షలు త్వరలో మొదలటు కానున్నాయి. ఇప్పటికే ప్రీఫైనల్ పరీక్షలు నడుస్తున్నాయి. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంత చదివామన్నది ముఖ్యం కాదు. ఏమి రాశాం... ఎలా రాశాం అన్నదే ముఖ్యం. అయితే పరీక్షలలో మంచి మార్కులు స్కోర్ చేయడానికి మనం రాసే రైటింగ్ ఎలా ఉందనేది కూడా ఆలోచించాలి. అయితే రాతను బట్టే అధిక మార్కులు సాధించవచ్చని రైటింగ్ నిపుణులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అంటున్నారు. ఆనాడు రాళ్లపైన అక్షరాలు చెక్కిన రాతి యుగం నుండి పేపర్‌పై పెన్నుతో అక్షరాలు రాసే నేటి కంప్యూటర్ యుగం దాక చేతి రాద ఎన్నెన్నో మలుపులు తిరుగుతూ వస్తుంది. ప్రపంచంలో ఏ ఇద్దరి చేతి రాత ఒకేతీరుగా ఉండదు. రాయడంలో ఒక్కొక్కరు ఒక్కొక్క శైలి కనబరుస్తారు. ముత్యాల్లా రాశుల్లా పోస్తూ రాసుకుపోయే వారు కొందరైతే కొంగలు తొక్కిన రీతిలో అంటే గజిబిజిగా రాసే వారు మరికొందరు ఉంటారు. నా రాత నా ఇష్టం అనుకోకుండా తగిన విధంగా రాస్తే మంచి మార్కులు సాధించడమే కాకుండా మంచి భవిష్యత్‌ను పొందుతారు. రాతను బట్టి వ్యక్తిగత గుణగణాలు అంచనా వేయవచ్చని గ్రాఫాలజిస్టులు అంటున్నారు. అంటే మనం రాసే రైటింగ్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో గమనించవచ్చు. అందుకు గాను చిన్న వయస్సు నుండే అక్షరాలను గుండ్రంగా రాయడం అభ్యాసం చేయాలి. ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయుల, గ్రాఫాలజిస్టుల సూచనలు పాటించాలి. బ్రహ్మ రాసిన నుదుటి రాతను, చేతిరాత ద్వారా కొంత వరకైనా మార్చుకోవచ్చు. పరీక్షలలో అందమైన చేతిరాత ద్వారా జవాబులు రాస్తే 10 నుండి 15 శాతం మార్కులు అదనంగా సాధించవచ్చని అంటున్నారు బుచ్చిరెడ్డి.

**రాసేటప్పుడు ఇవి గుర్తుంచుకోవాలి:**

పెన్ను, పెన్సిల్ పట్టుకునే విధానంగా తగిన విధంగా ఉండాలి.

పదాల మధ్య, వాక్యాల మధ్య, పేరాల మధ్య తగిన స్థలం వదలాలి.

అక్షరాల సైజు ఒకేతీరుగా ఉండాలి.

గొలుసుకట్టు రాత రాయకూడదు.

చేతిరాత వేగంగా రాసేటట్టు ప్రాక్టీస్ చేయాలి.

ప్రారంభం నుండి చివరి లైన్ దాకా రైటింగ్ అందంగా ఉండేటట్లు తగిన ఓపికతో రాయాలి.

**ఇవి పాటించాలి:**

పరీక్షల్లో ఆన్సర్ పత్రాలు ఇవ్వగానే స్కేల్ సహాయంతో తగిన మార్జిన్ కొట్టాలి.

జవాబు పత్రంపై మరీ ఎక్కువ లైన్లు కాకుండా మరీ తక్కువ కాకుండా పేజికి 16 నుండి 18 లైన్లకు మించకుండా ఉండాలి.

ఆన్సర్‌షీట్ తెల్ల కాగితంపై ప్రతి వాక్యం స్ట్రైట్‌గా ఉండేటట్టు రాయలి.

ముఖ్యమైన అంశాల కింద గీత ఉండేటట్లు చూడాలి.

విరామ చిహ్నాలు పాటిస్తూ రాయాలి.

తెలుగులో తలకట్టు, దీర్ఘాలు, ఒత్తులు, స్పష్టంగా కనబడేటట్లు అక్షరాల తలలపై ఉండాలి.

ఆంగ్లంలో రాసేటప్పుడు స్లాంట్‌గా రాయాలి. స్ట్రోక్స్ పాటిస్తూ రాయాలి.

స్పెల్లింగ్ మిస్టేక్స్ లేకుండా చూడాలి. ఓవర్ రైటింగ్ చేయకూడదు.

క్యాపిటల్ లెటర్స్, స్మాల్ లెటర్స్ వ్యత్యాసం గమనిస్తూ రాయలి.

సమాధానం రాసే ముందు ప్రశ్నల నెంబర్లు సరిగ్గా వేయాలి.

**రైటింగ్ బాగుంటే మార్కులు అధికం....**

పరీక్షలలోనే కాదు భవిష్యత్‌లో ఎక్కడైనా, ఎప్పుడైనా చేతిరాతకు తగిన ప్రాధాన్యం ఉంటుంది. నేడు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెరిగినప్పటికీ చేతిరాతకు ఏ మాత్రం ప్రాధాన్యం తగ్గలేదు. విదా ్యర్థులు మంచి రైటింగ్ రాస్తేనే అధిక మార్కులు పొంది గ్రేడింగ్ సాధిస్తారు. ఈ ఏడాది కూడా పదవ తరగతిలో సింగిల్ పేపర్ విధానంలో 11 పేపర్లకు గాను ఆరు పేపర్లే ఉంటాయి. అందుచేత ప్రతి ప్రశా ్నపత్రాన్ని అవగాహనతో చదవాలి. ప్రతి ప్రశ్మకు ఆత్మవిశ్వాసంతో సమాధానం రాయాలి. జవాబు పత్రంలో తప్పులు పోయినచో అతిగా దిద్దకూడదు. సమయానుకూలంగా రాస్తూ పోవాలి. ప్రశ్నలకు కేటాయించిన మార్కులను బట్టి జవాబులు రాయాల్సి ఉంటుంది. పరీక్ష గడువుకు ఐదు నిమిషాల ముందే ఆన్సర్స్‌ను చెక్ చేసుకోవాలి. మబ్బులెంత కమ్మినా వర్షిస్తేనే ఫలితం అన్నట్లుగా మనం ఎ ంత చదివినా అందమైన దస్తూరి రాయకుంటే తగిన ఫలితాలు సాధించలేం. చక్కని చేతి రాత కలిగిన జవాబు పత్రం నవ్వు ముఖంతో పలకరించే విధంగా ఉండడమే కాకుండా దిద్దే వారిని తగిన విధంగా ఆకర్షిస్తుంది. అందుకు గాను ప్రతి ఒక్కరు శ్రద్ధ పెట్టి ప్రాక్టీస్ చేయడమే కాకుండా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ రాస్తే పరీక్షల్లో అధిక మార్కులు సాధించవచ్చు.

# ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**.... ఎర్ర భిక్షపతి**

*దేవరకొండ, 16మార్చి,ప్రభాతవార్త:*



ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతాపార్టీ దేవరకొండ మండల ఉపాధ్యక్షులు ఎర్ర భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమం , అభివృద్ధి కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి సంవత్సరానికి రూ.5లక్షల ఉచిత ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని , ప్రధానమంత్రి మోడి ఈ పథకాన్ని 2018లో ప్రారంభించినప్పటికీ సిఎం కెసిఆర్ తెలంగాణలో పథకాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించారని ఆ రో వి ం చా ర ు. 1350రకాల వైద్య చికిత్సలను ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోకొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అర్హులైన నిరుపేదలు సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నారని అన్నారు. విద్యుత్,బస్సు,రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి పేదలపై భారం మోపారని, అదేవిదంగా ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలులో విఫలం చెందిందని అన్నారు. గతంలో ఇంటి నిర్మాణానికి 5లక్షలు ఇస్తామని హామి ఇచ్చి ఇప్పుడు 3లక్షలే ఇస్తామని చెబుతూ అనేక నిబంధనలు పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేయాలని ఉద్దేశ్యంతో ప్రధాని ఆవాస్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య యోజన, ఈశ్రమ్ కార్డువంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భిక్షపతి కోరారు.

# ప్రతి ఒక్కరూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**......ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*చింతపల్లి, 16మార్చి,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతలో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని,సనాతర హిందు ధర్మ పరిరక్షణకు కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఆలయా అభివృద్ధికోసం, పున: నిర్మాణానికి బిఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణా ప్రవీణ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్, నాంపల్లి మండల రైతు బందు అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి,ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిసిసెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి,మాస బాస్కర్, నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, చింతకుంట్ల విజయ్ , ఉడుత అక్రం,మల్లోజు జగన్ చారి, బాదేపల్లి పులిరాజుగౌడ్, బాదేవపల్లి నిరంజన్, ఆలంపల్లి వెంకటయ్య, సిమర్ల శ్రీనుయాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి గట్టు లక్ష్మి మైసమ్మ జాతర

*చింతపల్లి, 16మార్చి,ప్రభాతవార్త:*



కోరిన కోర్కెలు తీర్చే భక్తి విశ్వాలతో నిరంతరం ప్రజలు కొలిచే గ్రామదేవతాలయాలు దేశవ్యాప్తంగా ఉనఆ్నఇచ ఆయా గ్రామాల దేవతలకు తమ అభిష్టాలు చెప్పుకుని కోర్కెలు తీరిన తరువాత ముడుపులు చెల్లించి ప్రతి ఏటా జాతరలు చేయడం ఆనవాయితి. అలాంటి మహిమాన్వితమైన దేవతగా భక్తులు కొలిచే ,నిత్యనీరాజనాలు అందుకొంటున్న భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం గట్టు లక్ష్మి మైసమ్మ మాత 28వ జాతర మహోత్సవాలకు ఆలయ కమిటివారు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వ్యవస్థాపకులు క్రీ.శే.గంటికోట మల్లయ్య కుమారులు గండికోట దేవదాస్, గండికోట చంద్రశేఖర్‌లు తెలిపారు.ఈనెల 17 శుక్రవారం నుండి 19వ తేది వరకు 3రోజులు జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నుండి ప్రారంభం అయ్యే ఈ ఉత్సవాలలో అమ్మవారిపూజ,బోనాలు, వనవాసం, అన్నదానం తదితర కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

# హెలికాప్టర్ క్రాస్‌లో బొమ్మలరామరం వాసి లెఫ్టినెల్ కల్నల్ మృతి

*బొమ్మలరామరం ప్రభాతవార్త :*




అరుణాచల్ ప్రధేశ్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో బొమ్మలరామరం మండలనికి చెందిన లయన్స్ క్లబ్ చైర్మన్ ఉప్పల నరసింహారెడ్డి కుమారుడు ఉప్పల వినయ్ భాను రెడ్డ్య ఆర్మీలో లెఫ్ట నెల్ కల్నల్ వీధులు నిర్వహిస్తున్నాడు. విధిలో భాగంగా ఆర్మీ హెలికాప్టర్ చీతో రోజు వారీ వీధులు నిర్వహణలో భాగంగా సెంగే గ్రామం నుండి అస్సాంలోని మిసమరి వెళ్తుండగా అరుణాచల్ ప్రదేశ్‌లోని పశ్చిమ బెంగాల్ మండలంలో పర్వత ప్రాంతంలో గురువారం హెలికాప్టర్ కుప్పకూలింది. వినయ్ భాను దేశ సేవలో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికిలోకి వెళ్లారు. మండల కేంద్రానికి చెందిన వ్యక్తి దేశ సేవలో వీర మరణం పొందడాంతో రాజకీయ నాయకులు, యువకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డిండి ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం

*డిండి, మార్చి 16 ప్రభాతవార్త*

డిండి ప్రభుత్వ ఐటిఐలోని ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో స్వల్పకాలిక కోర్సులైన డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్), డిస్ట్రిబ్యూషన్ లైన్‌మెన్(ఎలక్ట్రీషియన్), గ్యాస్ టంగ్‌స్టన్ ఆర్క్ వెల్డింగ్(వెల్డర్), ఫోర్‌మెన్ రోడ్స్ అండ్ రన్‌వేస్ (సివిల్) గల రెండు మాసాల వ్యవధిగల కోర్సులు ఎప్రిల్ 1వ తేదీనుంచి ప్రారంభమవుతాయని డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

*దేవరకొండ, 16మార్చి,ప్రభాతవార్త:*

బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్‌సింగ్ నాయక్ , సర్పంచ్ వడిత్య దీప్ల నాయక్‌లు అన్నారు. గురువారం మైనంపల్లి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటి సభ్యుల సమావేశధం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ఆధ్వరనయంలో అంబేద్కర్ అనే చిన్నారికి అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి, ఐసిడిఎస్ నల్లగొండ అధికారి అంజలి, పంచాయితీ కార్యదర్శి హరితరెడ్డి, వార్డు సభ్యులు లచ్చిరామ్, బాలాజి, శ్రీను, అంగన్వాడి టీచర్ కమలమ్మ, బుజ్జి లక్ష్మి, కలమ్మ, ఏఎన్ఎం విద్యావతి, ఆశ కార్యకర్త ధనమ్మ,యువకులు, కిరణ్, మధు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ల బారిన వరి పైర్లు

**మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని వైనం**
**పంట దిగుబడి తగ్గుతుందంటున్న రైతులు**
**ఆందోళనలో రైతాంగం**

*నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త*

యాసంగిలో సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైంది. వరి పైర్లు ఈనే దశలో ఉన్నాయి. ఈ యాసంగిలో అదునులోనే వరి సాగు చేశారు. ముందుగా వ్యవసాయ బోర్లు, బావుల కింద సాగు చేయగా అనంతరం ఎడమ కాలువ కింద వరి నాట్లు వేశారు. అప్పటి నుండి ఏదో ఒక ప్రతిబంధకాన్ని ఎదుర్కొంటూ రైతులు అధిగమిస్తూ వచ్చారు. విద్యుత్ కోత, వారబంధి, తెగుళ్లు తదితర సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో వరి పైర్లకు ఒక వైపు అగ్గి తెగులు, మరో వైపు సుడిదోమ తీరని శాపంగా పరిణమించాయి. దీంతో రైతులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు సుడిదోమ నివారణకు వివిధ రకాల మందులను పిచికారీ చేశారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు, సుడిదోమ నష్టాన్ని కలిగిస్తున్నాయి. పెట్టుబడి పెరుగుతుందే తప్ప తెగుళ్ల మాత్రం అదుపులోకి రావడం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకు ంటున్నారు. వాతావరణంలో మార్పు ఫలితంగా అగ్గి తెగులు సోకగా ఉబ్బ కారణంగా సుడిదోమ తెగులు సోకిందని రైతులు పేర్కొంటున్నారు. మద్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు ఉక్కపోత తీవ్రంగా ఉండడంతో వరి పైర్లకు సుడిదోమ వ్యాపిస్తుంది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ. 20 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. తెగుళ్ల నివారణకే ఎక్కువ ఖర్చు అయినట్లు రైతులు అంటున్నారు. ఈ యాసంగిలో అదునులో వరి నాట్లు వేసిన రైతులు ఆశించిన దిగుబడి పొందవచ్చునుకున్నారు. ఎకరానికి 40 బస్తాలు ధాన్యం దిగుబడి వస్తుందనుకున్నారు. తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా పూడుతుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తమవుతుంది. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అగ్గి తెగులు, సుడిదోమ తీవ్ర నష్టాన్ని కలిగించనున్నాయి. వానాకాలంలో వర్షాలు పడగా వరి పైర్లకు యూరియా తక్కువ మోతాదులో చల్లారు. సహజంగా పైర్ల ఎదుగుదలకు రైతులు యూరియాను చల్లుతారు. వర్షాలు కు ్రరవడంతో ఎక్కువ మొత్తంలో యూరియా చల్లాల్సి న అవసరం లేకుండా పోయింది. యాసంగిలో మాత్రం వర్షాలు ఉండని కారణంగా వరి పైర్ల ఎదుగుదలకు ఎక్కువ మోతాదులో యూరియా చల్లారు. ఒక్కొక్క ఎకరానికి మూడు బస్తాల వరకు యూరియా చల్లినట్లు రైతులు పేర్కొంటున్నారు. యూరియా ఎక్కువ చల్లిన కారణంగా సుడిదోమ వ్యాపిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. తీవ్ర ఉక్కపోత ఒక కారణం కాగా వరి పైర్ల ఎదుగుదలకు ఎక్కువ యూరియా చల్లడం సుడిదోమ సోకడానికి మరో కారణంగా రైతులు పేర్కొంటున్నారు. ఈ యాసంగిలో పెట్టుబడి తగ్గుతుందని రైతులు ఆశించగా తెగుళ్ల కారణంగా నిరాశే ఎదురైంది. అదునులో నాట్లు వేసి ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు వస్తే పరిస్థితి ఏమిటోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా వాతావరణంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయి. ఉదయం వేళల్లో మంచు కురుస్తుంది. అకాల వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురిశాయి. పలుచోట ్ల పిడుగులు కూడా పడ్డాయి. నష్టం వాటిల్లింది. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్న రైతులు వరి కోతలు ప్రారంభమయ్యే నాటికి ఏ ప్రతిబంధకం ఏర్పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. తెగుళ్లు అదుపులోకి రాకపోతే పంట దిగుబడి తగ్గడం ఖాయమంటున్నారు. మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసి అదునులో వరి నాట్లు వేసినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నష్టపోక తప్పదంటున్నారు. వరి పంట నెల రోజుల్లో మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసి అదునులో వరి నాట్లు వేసినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నష్టపోక తప్పదంటున్నారు. వరి పంట నెల రోజుల్లో చేతికి రానున్నందున ఐకెపి కేంద్రాలను సకాలంలో ప్రారంభించి గిట్టుబాటు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం ఆదర్శనీయం

*కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. గురువారం వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్‌ల ఆధ ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ఎంపిపి కార్యాలయం, ప్రధాన రహదారిపై గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఆత్మబలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. అదే విధంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గుడుగుంట్ల అప్పయ్య 26వ వర్ధంతి సందర్భంగా మున్సి పల్ కార్యాలయం ముందు ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్‌కుమార్, కార్యదర్శి ఉప్పల నవీన్, కోశాధికారి యాదా కిరణ్, రీజియచన్ చైర్మన్ జగిని ప్రసాద్, బండారు శ్రీనివాసరావు, గరిణె శ్రీధర్, బెలిదె అశోక్, ఒరుగంటి పాండు, యాదా సురేష్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, గుడుగుంట్ల సాయి, నాగ అఖిల్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి




సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, వాసవి క్లబ్ డిస్ట్రిక్టు ఆఫీసర్ వంగవీటి శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీనర్స య్య, చుండూరు నాగమల్లేశ్వరరావు, రంగా కోటేశ్వరరావు, దేవరశెట్టి చినబ్రహ్మాం, ఉపాధ్యక్షులు ఉప్పలవంచు శ్రీనివాసరావు, ఆధారపు మధుసూదన్‌రావు, వెంపటి రంజిత్‌కుమార్, వివిధ హోదాల్లో ఉన్న ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

*మునగాల, మార్చి 16 ప్రభాతవార్త*

ఈ నెల 17 నుండి 29వ తేదీ వరకు జరుగు జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సాగే యాత్రలను జయప్రదం చేయాలన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాగు ఈ యాత్ర ఈ నెల 17 నుండి 29 వరకు కొనసాగుతుందన్నారు. బిజెపి మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని బిజెపి చూస్తుందని ఆరోపించారు. ఈ నెల 25న జనచైతన్య యాత్ర కోదాడకు చేరుకుంటుందని అక్కడి నుండి హుజూర్‌నగర్ మీదుగా మిర్యాలగూడ చేరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశిరెడ్డి



స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, వెంకన్న, నాగయ్య, గోపయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోండ్రియాలలో హాత్ సే హాత్ జోడో యాత్ర

*అనంతగిరి, మార్చి 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో గురువారం టిపిసిసి నల్లగొ ండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి రాహుల్‌గాంధీ సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, నాయకులు బాబూరావు, వెంకటప్పయ్య, శేషయ్య, రమేష్, కాశీ, రామకోటయ్య, రాజు, వేణు, వీరయ్య, మీరా, హట్యానాయక్, రామారావు, వెంకటప్పయ్య, వెంకటమ్మ, మరియమ్మ, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

*అనంతగిరి, మార్చి 16 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాబోవు ఎన్నికల దృష్ట్యా అనుసరించాల్సి న వ్యూహాలతో పాటు అనేక అంశాలను చర్చించినట్లు తెలిపారు. కోదాడలో మళ్లీ టిఆర్ఎస్ జెండా ఎగురవేయడంతో పాటు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. నేడు జరిగే సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సురగాని చంద్రశేఖర్, షేక్ సుభాని, నాయకులు, కార ్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు వారి కోసం పోరాడిన మహా పురుషుడు

*మునగాల, మార్చి 16 ప్రభాతవార్త*



మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయ ంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక రచ్చబండ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వృద్దులు, రోగులు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి, వాసవి క ్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, ప్రభాకర్, కందిబండ మంగేష్, నల్లపాటి నాగరాజు, గన్నవరపు వెంకన్న, చక్క కిషోర్, అర్వపల్లి రామారావు, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభూ సోమేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:*

అనుముల మండలం పేరూరు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి రాంబాబు గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా విజయేందర్‌రెడ్డిని అలయ కమిటీ నిర్వహాకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, బీఅర్ఎస్ మండల అధయక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కోఅప్షన్ మెంబర్ చాపల సైదులు, అలయ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్యయాదవ్, సర్పంచ్ యడవల్లి నాగరాజు, పసుల శేఖర్, గోపనబోయిన పుల్లయ్య, అస్గర్, యడవల్లి రాములు, పసుల



పిచ్చయ్య, మద్ది శంకర్, మనీ, అలయ ఈవో రాయనబోయిన కొండల్, బుయ్య శంకర్, నాగయ్య, నిరంజన్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:*

వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని గ్రామ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి దోహదపడతాయని అనుముల మండలం ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. గురువారం అనుముల ఎంపీడీవో కార్యాలయంల డీఅర్‌డీవో అధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీల, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులు, బాధ్యతలు, హక్కులపై పూర్తి అవగాహన కలిగి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. అదే విధంగా శనివారం పంగవానికుంట గ్రామ పంచాయతీని పరిశీలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోళ్ల



లక్ష్మి, జిల్లా కోఅర్డినేటర్స్ మొయినుద్దీన్, ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో కళావతి, పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్ అఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ - I ప్రిలిమ్స్ రద్దు చేయకపోతే ఆమరణ నిరహార దీక్ష చేపడతా

*కోదాడ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే 48 గంటల్లో గ్రూప్ - 1 ప్రిలిమ్స్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని లేని పక్షంలో 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం కోసం బిఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేపడుతున్న ఆమరణ నిరహార దీక్షగా సంఘీభావంగా తాను కూడా ఆమరణ నిరహార దీక్ష చేపడతానని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు ప్రకటించారు. గురువారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సిపై తెలంగాణ ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సి సెక్రటరీ పిఎకు కాన్ఫిడెన్షియల్ రూమ్ యాక్సెస్ ఎలా లభించిందని ప్రశ్నించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో వంద మార్కులు దాటిన అభ్యర్థుల వివరాలను బహిరంగ పర్చాలన్నారు. ప్రభుత్వం టెక్నికల్ సమస్యగా చూపి సిట్‌కు అప్పగించి చేతులు దులుపుకోవాలనే ప్రయత్నాలను మానుకుని టిఎస్‌పిఎస్‌సి కమిటీని పూర్తిగా ప్రక్షాళన చేసి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజిపై ముఖ్యమంత్రి కెసిఆర్ మౌనంగా ఉంటే అభ్యర్థులకు జవాబు చెప్పేదెవరని, మౌనంతో న్యాయం జరగదన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

*కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఎంపిపి చింతా కవితారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసి మార్గదర్శకులుగా నిలిచేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రాథమిక పాఠశాలలే పునాధులని, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుల అవిరళ కృషితో భీక్యాతండా పాఠశాలు 50 వసంతాలు పూర్తి చేసుకోవడంతో పాటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల సహకారంతో పిఎంశ్రీ పథకం ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు ఎంపిపిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ అంబేద్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్ర పోస్టర్లు విడుదల

*నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త*

నేటి నుండి ఈ నెల 29 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి మతోన్మాదం, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు గాను నేడు హన్మకొండలో ప్రారంభమయ్యే జనచైతన య యాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం



విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, మల్లెల వెంకన్న, అనంతుల కృష్ణయ్య, లతీఫ్‌బాబు, వెంకటనారాయణ, గంగాచారి, ప్రసాద్, లచ్చయ్య, జనార్థన్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలి

*కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

విదా ్యర్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేరొ ్కన్నారు. గురువారం పట్టణంలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రం వద్ద ఆశీస్సులు అందజేసి మాట్లాడారు. పరీక్షలంటే భయాన్ని, ఒత్తిళ్లను వీడి ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. మానసిక ప్రశాంతతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పరీక్షా ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి కోదాడ పట్టణానికి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

*నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త*



మండలంలో కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులను గురువారం ఎంఈవో సలీం షరీఫ్ పరిశీలించారు. సిరిపురం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తి కాగానే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాణ ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శౌరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఎస్పీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం

*నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త*

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల కార్యవర్గాన్ని గురువారం నియమకం చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ తెలిపారు. మండల బిఎస్పీ అధ్యక్షుడిగా నేలమర్రి శ్యామ్, ఉపాధ్యక్షులుగా జి. మంజులను నియమించినట్లు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్రంలో బిఎస్పీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారి నియామకం పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

*కోదాడ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త*

అనంతగిరి మండలంలో ఈ నెల 18 నుండి 29వ తేదీ వరకు దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. 18న గోల్‌తండా, 19న ఖానాపురం, 21న వాయిలసింగారం, 23న గోండ్రియాల, 24న శాంతినగర్, 25న లక్కవరం, 27న చిమిర్యాల, 28న కొత్తగూడెం, 29న తెల్లబెల్లి తండా, వసంతాపురం గ్రామాల్లో కోదాడ ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర ్హత కలిగిన దివ్యాంగులు సదరం, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులతో పాటు పాస్‌ఫోటోలతో శిబిరాలకు వచ్చి బస్‌పాస్‌లను పొందాలన్నారు.

## మున్సిపల్ కార్మికులకు క్రీడా పోటీలు

*కోదాడ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛభారత్ మిషన్ ఆదేశాల మేరకు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని మహిళా పారిశుధ్య కార్మికులకు పలు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లంకెల నిరంజన్‌రెడ్డి, వంటిపులి శ్రీను, ఈఈ భవాని, పారా వీరయ్య, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు పరిశ్రమలను అధునీకరించుకోవోవాలి

## రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:

రైస్ మిల్లర్లు మిల్లింగ్ పరిశ్రమను అధునీకరించుకొని రైతులు పండించిన సన్న రకాల ధన్యాన్ని కొనుగోలు చేసే విధంగా తయారు కావాలని తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసొసియేషన్ అధ్యక్షులు గపా నాగేందర్ అన్నారు. గురువారం నాగార్జునసాగర్ విజయ విహార్‌లో నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసొసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో పల్గొని మాట్లాడుతూ మిల్లర్లంతా నాణఖ్యమైన సన్న రకాల బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేసి రైతులకు మరింత గిట్టుబాఇటు ధర అందించేందుకు కృషి చేయాలని కోరారు. రైతులను కాపాడుకోవాలని, రైతాంగానికి మిల్లింగ్ పరిశ్రమ వెన్నుదండుగా ఉంటూ మన పరిశ్రమలో మనుగడ సాధించాలన్నారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా అసొసియేషన్ నూతన అధ్యక్షులుగా చిట్టిపోలు యాదగిరిని మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యాదగిరిని పలువురు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గౌరవ అతిథులు జ్యోతి ర్వ్రలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాలియా సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ అధయక్షత వహించగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 2 అన్నమనేని సుధాకర్‌రావు, జగిత్యాల అధ్యక్షులు నవీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి రేపాల భద్రాద్రిరాములు,



సంయుక్త కార్యదర్శి కండె రామకృష్ణ, ఉపాధ్యాక్షులు హనుమంతు, తాలుక అధ్యక్షులు కర్నాటి నారాయణ, సముద్రాల వెంకటేశ్వర్లు, కనుమంతు కేశవరెడ్డి, నార్కెట్‌పల్లి ఎంపీపీ సుదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పెద్దవూర ఎంపీపీ ముఖ్య సలహాదారులు చెన్ను సుందర్‌రెడ్డి, ఎగ్జికూయటీవ్ మెంబర్ విశ్వనాథం, మిల్లర్లు చేకూరి సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, పేరయ్య, శేఖర్, యాదయ్య, మోహన్‌రావు, లోకనాథం, రంజిత్, యశ్వంత్, నులక వెంకట్‌రెడ్డి, రామాంజిరెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త

ప్రత్యేక తెలుగు భాష రాష్ట్ర సాధనలో అమరుడైన పొట్టి శ్రీరాములు 122వ జయంతిని నేరేడుచర్లలో వాసవి వని తా క్లబ్, ఆర్యవైశ్యసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద పొటి ట శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వికలాంగులకు డైపర్లు, పండ్లు పంపి ణీ చేశారు. వాసవిక్లబ్ మాజీ అధ్యక్షుడు మాశెట్టి లక్ష్మయ్య రూ.500 ఆరి ధ క సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి, అంతర్జాతీయ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కందిబండ వాసంతి, వాసవి వని.తాక్ల బ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, పొలిశెట్టి అశోక్, ఈగా భాగ్యలక్ష్మి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామమోహన్‌రావు, మాజీ జోన్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊట్కూరి నటరాజ్, మాజీ కోశాధికారులు పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల పుల్లయ్య,



గరిణె ప్రసాద్, జూలూరి అశోక్, రాచకొండ అంజయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కందిబండ హరి, తడకమళ్ల పరమేశం, ఉప్పల పుల్లయ్య, అనంతుల సత్యనారాయణ, నీలా శ్రీనివాస్, నీలా రామ్మూర్తి, పాల్వాయి ప్రభాకర్,గరిణె రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామిక సామాజిక న్యాయం కోసం సిపిఎం అఖిల భారత కమిటి పిలుపు మేరకు ఈనెల 17నుండి 29 వరకు నిర్వహించే జ న చైతన్య యాత్ర జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. గురువారం స్థాని క అరిబండిభవన్‌లో జన చైతన్య వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పోరేట్‌శక్తులకు లక్షల కోట్ల రూపాయలు దొడ్డిదారిన కట్టబెడుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ దేశంలోని 23 కోట్లమందిని పేదలుగా చేశారని, నిత్యావసర సరుకులు, డీజిల్, పె ట్రోల్, వంటగ్యాస్‌తో సహా అన్ని రకాల సరు కుల ధరలు మూడురెట్లు పెరిగాయని విచారం వ్యక్త ం చేశారు. సామాజిక న్యాయం కోసం రానున్న రోజుల్లో సమ ర శీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కుంకు తి రపతయ్య, ఆనగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, శ్రీను, ఎస్‌కె.హఫీజ్, గుర్రం ఏసు, కోదాటి సైదులు, కొండ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా సాధనకై సకల జనులు పోరాడాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త



మిర్యాలగూడజిల్లా ఏర్పాటు అయ్యేంత వరకు ప్రతి ఒక్కరు పోరాడాలని అఖిలపక్ష నేతలు కోరారు. గురువారం నేరేడుచర్లలో మిర్యాలగూడ జిల్లా సాధన కోసం అఖిలపక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా సాధనకోసం మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజలందరు ఉద్యమించాలని పిలుపునిచా చ్రు. ఈ మూడు నియోజకవర్గాలలో సుమారు 9 లక్షల జనాభా ఉందని, 18పైగా మండలాలు ఉన్నాయని, మిర్యాలగూడ జిల్లా ఏర్పడటానికి కావలసిన అన్ని వస తులు ఉన్నాయని, కృష్ణ పరివావాక ప్రాంతమంతా ఒకే జీవనవిధానం కలిగి ఉంటుందని, నల్లగొండ, సూర్యాపేటలు ఈ ప్రాంతానికి సంబంధం లేకుండా ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలకంటే మిర్యాలగూడకే జిల్లా అయ్యే అర్హతలునా న్నయని, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ మిర్యాలగూడ జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ అఖిలపక్ష సమావేశంలో జ్వాల వెంకటేశ్వర్లు, చేగొండి మురళి, కొణతం సత్యనారాయ ణరెడ్డి, ధూళిపాళ ధనుంజయనాయుడు, పాల్వాయి రమేష్, కొదమగుండ్ల రమేష్, బాల వెంకటేశ ్వర్లు, బచ్చలకూ రి ప్రకాశ్, రాపోలు నవీన్, సరికొండ నాగేశ ్వరరావు, పొనుగోటి జంగారావు, రావుల సత్యం, అనంతప్రకాశ్, జనిగ శ్రీనివాస్,అబ్రహాం, పల్లెబోయిన సింహాద్రి, నర్స ింగ్, త్రిపురం సుధాకర్‌రెడ్డి, మచ్చ సోమయ్య, నీలారామ్మూర్తి, బాదె నర్స య్య, ముళ్ల జానయ్య, సతీష్‌రెడ్డి, ఇంజమూరి వెంకటయ్య, పత్తిపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, బెట్టెతండా సర ్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. నేరేడుచర్ల ప్రధా న కూడలిలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పంపిణీ కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శి బిరానికి గురువారం మద్దతు తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణపరిధిలో సర్వేనెం.243, 244, 250, 253, 358, 479లలో ప్రభుత్వ భూమిని గుర్తించినప ్పటికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చొరవ తీసుకొని సమస ్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమం లో కౌన్సిలర్ బచ ్చలకూరి ప్రకాశ్, పాలకీడు ఎంపిటిసి మీసాల ఉపేందర్, కాంగ్రెస్ పార్ట ీ నాయకులు గజ్జెల కోటే శ్వరరావు, బచ్చలకూరి సైదా, శ్రీను, రవీంద్రాచారి, సయ్యద్ హస్సే న్, నిరుపేదల సంఘం నాయకులు వాసాపల్లయ్య, వాసా కరుణాకర్, రంగయ్య, లక్ష్మయ ్య, మాలాంబి, దుర్గమ ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకంలో చట్ట బద్ధతలేని జివోలు

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల పట్ల చట్టబద్ధత లేని జీవోలను జారీ చేస్తూ నిరుదద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని తెలుగుదేశంపార్టీ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరి దురా ్గప్రసాద్ ఆరోపించారు. గురువా రం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 7, 8 వార్డులలో ఇంటింటికి తెలుగుదేంపార్టీ కార్యక్రమం అనంతరం పట్టణ కమిటి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ ం తాతా ్కలిక పథకాలతో ప్రజలకు ఆశ చూపుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. తెలుగుదేశంపార్టీ సభ ్య త్వ నమోదు వలన కేవలం పార్టీ కార్యకర్తలకు వచ్చే ప్రమాద బీమానే కాకుండా సామాన్య ప్రజలకు ఆనారోగ్యకర పరిస్థితిలో వివిధ ఆస్పత్రులలో చికిత్స లకు అయ్యే ఖర్చులలో రాయితీ పొందవచ్చన్నారు. పార్టీ బలోపేతానికి ప్ర తి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు పాల్వాయి రమేష్, మం డల కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య, టిడిపి నాయకులు పచ్చిపాల వెంకన్న, యడవెల్లి వెంకటరెడ్డి, పుల్లయ్య, చింతల నర్స ింహారావు, చామ సైదులు, చందమళ్ల వెంకన ్న, శ్రీరాములు, బొల్లెద్దు నగేష్, బూషి నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నకేశవ ఆలయ గడప ప్రతిష్ఠ ఉత్సవం

మేళ్ళచెరువు మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని కందిబండ గ్రామంలో వేంచేసియున్న శ్రీభూనీల సహిత శ్రీస్వయంభు చెన్నకేశవస్వామిఆలయ నూ తన నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా గురువారం గడప మండిగ ప్రతిష్టమహోత ్సవ కార్యక్రమాలు అత్యంత ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయండి

అడవిదేవులపల్లి మార్చి 16 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 18న ఉదయం 9 గంటలకు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నవిదా ర్థినీ విద్యార్థుల తల్లిదం డ్రులతో విద్యార్థుల ప్రగతిపై పాఠశాల స్థాయిలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకట్రామ్ తెలిపారు. మండలకేంద్రంపరిధిలోని ములకచర్ల గ్రామపంచాయితీ స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల సమావేశానికి సంబంధించిన ఆహ్వానపత్రా లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రతి విద్యార్థి తల్లిగానీ, తండ్రిగానీ ప్రత్యక్షంగా సమావేశంలో పాల్గొని తమ పిల్లల ప్రగతిని విశ్లేషి ంచి తగు సలహాలు, సూచనలు ఉపాధ్యాయులకు ఇవ్వాలని అన్నారు. దీనివలన విద్యార్థుల అభివృద్ధి, వారి విద్య లో ప్రగతి మెరుగుపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలలో చేపడుతున్న వివిధ రకాల కార్యక్రమాలు, పాఠశాలలో జరుగుతున్న బోధనాభివృద్ధి కార్యక్రమాలను



పరిశీలించి అనుగుణంగా తగు సలహాలు,సూచనలు ఇవ్వ వలసిన అవసరం విద్యార్థుల తల్లిదండ్రులపై బాధ్యత ఉందన్నారు. కావున తల్లిదం డ్రుల సమావేశానికి హాజరై వి జయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం గోపి, రమాదేవి, లక్ష్మి ప్రసన్న, విజయలక్ష్మి, కృష్ణయ్య, వీరేశం, ప్రదీప్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో ప్రతిభావంతులకు బహుమతుల పంపిణీ

దామరచర్ల మార్చి 16 ప్రభాతవార్త



మండలకేంద్రమైన దామరచర్లలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు దజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలను విద్యార్థులు చక్కగా రాసేందుకు ముందస్తు నిర్వహించే టాలెంట్ పరీక్షలు దోహదపడతాయన్నారు. పరీక్షల పట్ల ఒత్తిడి లేకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న, జగన్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, సుజాత, రజిత, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

మఠంపల్లి మార్చి 16 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హు జూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెంది పలువు రు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాం గ్రెస్ పార్టీ నాయకుడు బూషిపల్లి వెంకటరెడ్డి, మరో 10మందికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన అనేక మంది బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని, అందరు సమిష్టిగా పనిచేసి మరోమారు బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి సర్పంచ్ మన్నెం



శ్రీనివాసరెడ్డి, చౌటపల్లి మాజీ సర్పంచ్ సీతా రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వీరారెడ్డి, సైదులు, వీరయ్య, వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐకమత్యానికి చిహ్నాలు

దామరచర్ల మార్చి 16 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఐకమత్యం, సోదరభావం పెంపొందిస్తాయని డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మ న్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సాత్‌తండాలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు శారీరక మానసిక ధృఢత్వాన్ని, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీ ణ క్రీడాకారులలో ప్రతిభ పాటవాలను వెలికి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లింగారెడ్డి, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పర్శ్యానాయక్, కోట్యానాయక్, బాలు, బిఆర్ఎస్‌వి మండల అ ధ్యక్షులు రూపావత్ దత్తునాయక్, సోమాని, లక్ష్మణ్‌గౌడ్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మఠంపల్లి మార్చి 16 ప్రభాతవార్త

ఈ నెల 17నుండి 29 వరకు జరిగే జన చైతన్యయాత్ర పోస్టర్‌ను గురువారం మఠంపల్లి మండలకేంద్రంలోని సిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు భూక్య పాండునాయక్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి జరగనున్న జన చైతన్య యాత్రలో పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, సయ్యద్‌రసూల్‌మియా,




పొడిశెట్టి రాము,ప్రభుదాసు, సైదమ్మ , నాగమణి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా వాల్ పెయింటింగ్స్

చండూరు,మార్చి15,ప్రభాతవార్త:







ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలకు దగ్గరయ్యేందుకు అన్ని పార్టీల నాయకులు వారివారి ప్రయత్నాలను ప్రారంభించారు. చండూరు మండల కేంద్రంలో పలుచోట్ల బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చలమల కృష్ణారెడ్డిలకు చెందిన వాల్ పెయింటింగ్స్‌ను పోటాపోటీగా రాయించారు. ప్రధాన రహదారులవెంట ఎక్కడ చూసినా గోడలపైన వీరికి సంబంధించిన రాతలే కనిపిస్తున్నాయి.అదేవిదంగా అన్ని పార్టీలకు సంబంధించిన వాట్సప్ గ్రూపుల్లో విషెస్ తెలపడంలో కూడా ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి మార్చి 16 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు,మార్చి15,ప్రభాతవార్త:

కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణి చేశారు.మున్సిపల్ కేంద్రాలకు చెందిన 29మందికి, చండూరు మండలానికి 34మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించడంవల్లే మునుగోడు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ది చెందుతుందని అన్నారు. అనంతరం చండూరు మండలం ఇడికుడ గ్రామానికి చెందిన నాంపల్లి యాదగిరి ప్రమాదవశాత్తు మరణించడంతో అతనికి మంజూరు అయిన బిఆర్ఎస్ సభ్యత్వ భీమా చెక్కు 2లక్షల రూపాయలను అతని భార్య నాంపల్లి యాదమ్మకు అంద జేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్,



మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, పట్టణ అధ్యక్షులు బూతరాజు దశరథ, నెర్మట సర్పంచ్ నందికొండ నర్సిరెడ్డి, బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

## -పెండింగ్ బిల్లులపై వేదిక ముందు బైఠాయించిన సర్పంచ్‌లు

గుండాల, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాలను గౌరవించాం ... అధికారుల ఒత్తిళ్లను భరించాం .. అప్పు సప్పు చేసి చేసిన పనులకు బిల్లులు రావడం లేదంటూ మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు వేదిక ముందు బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపడిశాల సర్పంచ్ రావుల మల్లేశం, తాము అప్పు సప్పు చేసి స్మశానవాటిక, రైతువేదికలు, నిర్వహించి ఏండ్లు గడిచిపోతున్న బిల్లులు చెల్లించకపోవడంతో పాటు కనీసం గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించకుండా ఖజానాలను ఫ్రీజింగ్ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పోడియం ముందు బైఠాయించారు. ఆయనకు మద్దతుగా మండల పరిధిలోని మాసానుపల్లి, అనంతారం సర్పంచ్‌లు ఏలూరు రామిరెడ్డి, తుమ్మ డెన్నిస్‌రెడ్డిలు వేదిక ముందు బైఠాయించి సమావేశం నడవకుండా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామపంచాయతీల ఖజానాలను ఫ్రీజింగ్ లేకుండా ఎత్తివేయాలని, బకాయి బిల్లులను సకాలంలో విడుదల చేయాలని, ఈ విషయంపై సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని, పట్టుపట్టగా మిగిలిన ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని ఎంపీపీ మాట్లాడుతూ .. సర్పంచ్‌ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది అలసత్వంతో ప్రాణాలు కోల్పోతున్న రైతులకు భీమా పరిహారం అందకుండా పోతుందని, ఫలితంగా బాధిత కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందని మాసానుపల్లి సర్పంచ్, ఏలూరి రామిరెడ్డి ఆరోపించారు. అనంతరం వివిధ శాఖల






పనితీరును ఎజెండాల అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోరుకుండా లక్ష్మీరాములు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి.ఖలీల్, తహసీల్దార్ జ్యోతి, ఎండీవో గార్లపాటి శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్‌లు దార సైదులు, బొంగు శ్రీశైలంయాదవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన గాదరి దిష్టిబొమ్మ దగ్ధం

అడ్డగూడూరు ప్రభాతవార్త: తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ హైదరాబాదులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. 2014 ఎన్నికలు వచ్చేటప్పుడు పైసా కూడా లేని గాదరి కిషోర్ కుమార్ భూదందాలు, ఇసుక దందాలు చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గం మాఫియా అడ్డాగా మార్చి కోట్లు దండుకుంటూ పబ్బం గడిపారని, టీపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తూ కార్యకర్తలను అక్రమ కేసులు బెదిరింపులతో తమవైపు తిప్పుకుంటున్నారని, 2023 ఎన్నికల్లో తుంగతుర్తిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక అడ్డగూడూరు పోలీస్ స్టేషన్‌లో గాదరి కిషోర్ కుమార్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి, జిల్లా



నాయకులు వల్లంబట్ల రవీందర్రావు, సర్పంచ్ నిమ్మలగోటి జోజి, కమ్మంపాటి సోమన్న, చిత్తలూరి సోమన్న, గూడ సోమయ్య, మందుల సోమన్న, బొట్లు శ్రీను, పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసు వారు అదుపులోకి తీసుకున్నారు.

# దత్తాయి పల్లి పాఠశాలను సందర్శించిన డీఈఓ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో సరైన ప్రణాళికతో శ్రద్ధగా చదివి ఎటువంటి భయాందోళనలు చెందకుండా పరీక్షలకు సన్నద్ధమై మంచిగా రాసి ఫలితాలను పొందాలని, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ చూపి వారిని ఉత్తీర్ణులను చేయుటకు తగు సూచనలు చేశారు. గైర్హాజరవుతున్న విద్యార్థుల ఇండ్లను డిఈఓ నారాయణరెడ్డి, ఎంఈఓ జే.కృష్ణతో కలిసి సందర్శించి, విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. దత్తాయి పల్లి పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తుర్కపల్లి ఉన్నత పాఠశాలను కూడా సందర్శించి మన ఊరు మన బడి ప్రగతి కోసం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

గుండాల, ప్రభాతవార్త : మండల పరిధిలోని సుద్దాల గ్రామానికి చెందిన యామగాని రాములు ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారీ కింద పడ్డాడు. ఈ సందర్భంగా రాములుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ గూడ ఉపేంద్రరవి, ఉపసర్పంచ్ బత్తిని రవి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# నేడు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండలం ధర్మారం, రామోజీ నాయక్ తండా, గొల్లగూడెం పలు గ్రామాలలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధన్వా శంకర్‌నాయక్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వస్తున్నారని జిల్లా నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు, మహిళా సభ్యులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మల్లెపల్లికి చెందిన 30 మంది యువకులు బిఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ పట్టణంలో మల్లెపల్లికి చెందిన సుమారు 30 మంది యువకులు వివిధ పార్టీలకు చెందిన వారు గురువారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, మామిండ్ల రత్నయ్య, గంగదారి రాములు, పాలేపాక భిక్షపతి, సత్యనారాయణ, రేగు కొమరయ్య, బుంగమట్ల సుధాకర్, ఈ.నర్సింహా, యార.శ్రీశైలం, సత్యనారాయణ, కే.సత్తి, బి.లింగస్వామి, పవన్, అంకిరెడ్డి, శివ, సముద్రాల మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నిధులతో నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రారంభం, అదేవిధంగా చౌటుప్పల్ మండలంలోని దివిస్ ల్యాబోరేటరీస్ సౌజన్యంతో రూ. 49,65,152లతో గొల్నేపల్లి, గొకారంలో రూ.49.30,017లతో, జాలుకాలువలో రూ.34,11,166లతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్ల శంకుస్థాపనను గురువారం జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి శాసనసభ్యులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న దివిస్ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు నంతరం మొగిళిపాక గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమా బాలనర్సింహా, దివిస్ అధికారులు కే.కే.చౌదరి, వల్లూరి వెంకటరాజు, సర్పంచ్‌లు మీసాల శేఖర్, తుర్కపల్లి మాధవి సురేందర్, మద్దెల సందీప్, గూడూరు శివశాంతిరెడ్డి, ముద్దసాని శశికళారెడ్డి, పహిల్వాన్‌పురం సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, చెరువు శివయ్య, పడమటి మమత, సంజీవరెడ్డి, బిఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఎడవెల్లి శాంతికుమార్, నారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని తుక్కాపురంకు చెందిన బిజెపీ నాయకుడు పునగాని రవీందర్‌గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం రవీందర్ దశదిన కర్మల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారి కుటుంబసభ్యులకు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రవీందర్ కుటుంబానికి బిజేపీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపీ రాష్ట్ర నాయకులు సూదగాని హరీష్‌శంకర్‌గౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు నాతి భిక్షపతి, కళ్యం రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, ఓబీసీ అధ్యక్షులు బండి ఉప్పలయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమార్, నాయకులు నర్ర రామలింగయ్య, పైళ్ల ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 16 ప్రభాతవార్త

తిరుడలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నందాపురంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ కన్నెబోయిన రేణుక లక్ష్మయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణకు వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పైబడిన అవసరమున్న వారికి మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్



వాసవి, సంధ్యరాణి, పూర్ణ శేఖర్, వార్డు ఆఫీసర్ సోమయ్య, విజయ్, ధనమ్మ, ఆశా, అంగనివాడి కార్యకర్తలు, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు దాత శ్రీహరి, ములుగు మల్లేశం, గండె సత్యనారాయణ, ఉగాదిశెట్టి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సందీప్, దాచ నగేష్, రమేష్, తదితరులు ఉన్నారు.



## కాలుష్య పరిశ్రమల మూసివేతపై కొండమడుగు గ్రామస్తుల సంబరాలు

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పరిధిలోని రసాయన పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ గత 133 రోజుల పాటు కొండమడుగు కాలుష్య నిర్మూలన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు ఫలించాయని కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చెరుకు భాస్కర్‌గౌడ్, గాండ్ల రవిలు పేర్కొన్నారు. కాలుష్య నిర్మూలన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట ఇటన నుంచి చెందక్ లాబరేటరీ అజంతా కెమికల్ ఆస్టార్ ఇండస్ట్రీస్ పరిశ్రమలను మూసివేస్తూ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మొదట చందక్ లాబరేటరీ ఆ తర్వాత అజంతా నేడు, ఆస్టార్ ఇండస్ట్రీ మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాలుష్య నిర్మూలన సమితి నాయకులు, గ్రామస్తులు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ద్వారా ఏదైనా సాధించగలం అనే దానికి ఇదే నిదర్శనమన్నారు. గ్రామాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్య కంపెనీలపై సుదీర్ఘ పోరాటం ఫలితంగా సాధించిన ఫలితం అన్నారు. కాలుష్య పరిశ్రమల



మూసివేతకు చేపట్టిన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వులను విద్యుత్ పోలీస్, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరుమూళ్ల జహంగీర్, పెంటబోయిన ఎల్లయ్య, అరిగె వెంకటేశం, బండమీది శ్రీరాంగౌడ్, మునిగళ్ల కృష్ణ, కనకబోయిన శ్రీరాములు, జల్లి అంజయ్య తదితరులున్నారు.

## ఘనంగా పోతోళ్ల శ్యామ్‌గౌడ్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

బీజెపి జిల్లా నాయకులు పోతోళ్ల శ్యామ్‌గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకు ముందు శ్యామ్‌గౌడ్ దంపతులు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతంరం సహృదయ అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. రాఘవాపురం గ్రామ పారిశుద్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు, వెంకటేవంగౌడ్, బాలక్రిష్ణగౌడ్, బిజెపి నాయకులు భువనగిరి స్వామి, కడెం సాయిలు, సోమ ఆరం శంకర్, సామల ప్రవీణ్‌రెడ్డి, సతీష్ నాయక్ తదితరులున్నారు.

## బీబీనగర్ చెరువు సుందరీకరణకై హెచ్ఎండిఏ అధికారుల పరిశీలన

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని బిబి చెరువు సుందరీకరించేందుకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం హెచ్ఎండిఏ అధికారులు బీబీనగర్ చెరువును సందర్శించారు. భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి చెరువులను సుందరీకరణ చేయడం కోసం పనులు చేపట్టేందుకు హెచ్ఎండిఏ అధికారులు సమాయాత్తమౌతున్నారు. ఈ నేపథ్యంలోనే బీబీనగర్ చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ ప్రభాకర్, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, స్థానిక సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, హెచ్ఎండిఏ ఎస్ఈ



పరంజ్యోతి, ఆర్కిటెక్చర్ శ్రీలేఖ, ఈఈ లేక్ రామ్‌సింగ్, ఎఫ్ఆర్ఓ అఫ్రోజ్, ఎఇ వెంకన్న తదితరులున్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం :

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శనీయమని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని మొగ్దుంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సదుద్దేశంతోనే కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, వైద్యాధికారి యాదగిరి, ఎంపిటిసి జిట్టా రజిత అమరేందర్‌రెడ్డి, సర్పంచు పిసిక లక్ష్మీ లక్ష్మీనారాయణ, నాయకులు ఒగ్గు పాండు శ్రీరాములు తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా ద్వజారోహణ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం గణపతిపూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన, ధ్వజారోహణం, హోమం తదితర ధార్మిక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడి రాజు-సంధ్య, ఆలయ ఛైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి-ఉమ, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు-స్వప్నల దంపతులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కొనసం రాంరెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, తాడూరి శిరీష పరమేష్, ఉస్కొగుల రమేష్, సుర్కంటి కనకరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటిరెడ్డి, కానుగు శేఖర్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, చెవ్వగోని వెంకటేశం, కానుగుల వెంకటయ్య, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, బోరెం శేఖర్‌రెడ్డి, గట్టు పవన్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## న్యాయ వ్యవస్థ పరిరక్షణ కోసమే ఐలు లక్ష్యం

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



ఆల్ ఇండియా లాయన్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం చౌటుప్పల్ కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఐలు ఆవిర్భవించి 42 సం.రాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పలువురు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ, పరిరక్షణ కోసం న్యాయవాదుల రక్షణ కోసం అనేక ఉద్యమాలను నిర్వహించామన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలన్నారు. న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు జెల్లా రమేష్, మక్తాల్ నర్సింహా, ఎండి.ఖయ్యూం పాషా, కోర్టు న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేష్, నర్రి స్వామి, మహిపాల్‌రెడ్డి, బడుగు శ్రీకాంత్, డి.శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని టిఎస్ఆర్‌జెసి ప్రిన్సిపల్ సరోజమ్మ అన్నారు. దివీస్ యాజమాన్యం సౌజన్యంతో గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥సౌజన్య ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, సాయికృష్ణ తదితరులున్నారు.

# మహేంద్ర ఆయిల్ మిల్, మోర్ సూపర్ మార్కెట్ మరియు ఇతర నూనె మిల్లులను అకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : నల్లగొండ పట్టణంలో మహేంద్ర ఆయిల్ మిల్ మరియు ఇంకా ఇతర నూనె మిల్లులు, మోర్ సూపర్ మార్కెట్, ఇతర కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ ని నల్లగొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి అకస్మికంగా గురువారం తన సిబ్బందితో తనిఖీ చేశారు. మహేంద్ర ఆయిల్‌మిల్లులో అనుమానస్పదంగా కనిపించిన పలు పల్లి నూనె మరియు పామాయిల్





నూనెలను తనిఖీ చేసి వాటిని ల్యాబ్ పరీక్షల నిమిత్తం నాణ్యత ప్రమాణాలు సరిగా ఉన్నవా లేవా అని నమూనాలు సేకరించి ఫుడ్ లాబరేటరీకి తరలించడం జరిగింది. నూనె మిల్లు యాజమాన్యానికి పరిశుభ్రమైన వాతావరణంలో నూనె వ్యాపారం చేయవలసిందిగా, మరియు కల్తీ లేని నాణ్యత ప్రమాణాలకు సరిపడే నూనె మాత్రమే ప్రజలకు అమ్మవలసిందిగా సూచిస్తూ అక్కడ పని చేసే సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలకు లోబడి మాత్రమే అమ్మకాలు నిర్వహించాలని తగిన సూచనలు జాగ్రత్తలు ఇవ్వడం జరిగింది. ఎప్పటికప్పుడు ఆయిల్ మిల్లులో కొనుగోలు రిజిష్టర్ మరియు స్టాక్ రిజిష్టర్‌ని మేయింటైన్ చేయాలని సూచించడం జరిగింది. అలాగే మోర్ సూపర్ మార్కెట్ మరియు ఇతర దుకాణాలలో కొన్ని అనుమానస్పద ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగింది. వాటి నివేదిక ఆధారంగా కల్తీ అని నిర్ధారణ అయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌తో పాటు ఆఫీసు సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో విసిపిసి కమిటి

కేతేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



గ్రామంలోని వీధి బాలలు, తల్లిదండ్రులు చనిపోయిన బాలలు. వీరు అందరికి కూడా మంచి విద్యను అందించాలి. పిల్లలు అందరూ కూడా స్కూల్ ఉండాలి. బాల కార్మికులు వుండరాదు. పిల్లలు బడికి పోకుండా బడి బయట వుండుట వలన చదువు రాక ఒక సంఘవిద్రోహులుగా గంజాయి, మత్తు వంటి వాటికి బానిసలుగా తయారవుతున్నారు. చిన్న వయస్సులో పెళ్లిలు జరుగుతున్నాయి. అలా చేసే వారి ఇండ్లళ్లకు వెళ్ళి మనం కౌన్సిలింగ్ ఇవ్వాలి. విసిపిసి కమిటి సభ్యులు వారి ప్రవర్తణలో మార్పు తీసుకరావాలి. పిల్లలందరికి మంచి బాల్యాన్ని పౌష్టికాహారం, వైద్యం ప్రతి తల్లిదండ్రులు మరియు ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాలి. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ డెవలెప్‌మెంట్ ఆఫీసర్ రమేష్ దీన్‌దయాల్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావతి, సర్పంచ్ జానకిరాములు, సెక్రటరీ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, అండాలు, ఎస్ఎంసి చైర్మన్, స్కూల్ టీచర్ నాగయ్య హాజరయ్యారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి : ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నకిరేకల్, మార్చి 16, ప్రభాతవార్త : నకిరేకల్ సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక యస్ఆర్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మత సామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఎం పార్టీ అఖిల భారత కమిటి పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో వరంగల్‌లో ప్రారంభమై 28.03.2023 వరకు జనచైతన్య యాత్రలు జరుగుతున్నాయి. ప్రజలు ప్రజా స్వామిక వాదులు లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ



జిల్లాకమిటి కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల మాట్లాడుతూ మోడీ అమిత్‌షా ఇద్దరి నేతృత్వంలో దేశం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారు అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజల్ని చైతన్యవంతులను చేయడంలో సిపిఎం పార్టీ ప్రతి కార్యకర్త చురుగ్గా వ్యవ హరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జా చినవెంకులు అధ్యక్షతన జరిగింది. పార్టీ జిల్లా కమిటి సభ్యులు రాచకొండ వెంకన్న, మండల కార్యదర్శులు లూర్దు మారయ్య, వెంకటేశ్వర్లు, మల్లయ్య, పార్టీ సభ్యులు మర్రి వెంకటయ్య, మర్రి బక్కయ్య, సుధీర్ నాగయ్య, లింగయ్య, సత్తయ్య, నాగమణి, శశికళ, లక్ష్మి, ఇందిరా, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య యాదవ్

నల్లగొండ అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:




9వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రాజు, బోడా వంశీ, డా. సత్యనరేష్, రాములబండ పి.ఎచ్.సి సూపర్వైజర్ పద్మ, సాయికుమార్, సరిత, ఆశాలు, సీ.ఈ.ఓ జ్యోతి, వార్డు ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సైదులు, వసంత, సరళ, యాదమ్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ నోముల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, మార్చి 16, ప్రభాతవార్త : మండలంలోని నోముల గ్రామానికి విచ్చేసిన ఎంపిపి సామ రవీందర్‌రెడ్డి మరియు గ్రామ యువత భారి సంఖ్యలో స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మతల్లి దర్శనం నిమిత్తం గ్రామ ఎంపిటిసి సభ్యురాలు సామ మల్లమ్మ మరియు సెక్రటరీ రమేష్‌తో కలిసి గ్రామంలోని అన్ని వాడల్లో పర్యటించిన, గ్రామంలో పారిశుద్ధ్యం సమస్యలు తీర్చవలసిందిగా ప్రజలు కోరగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సెక్రటరీ ఆదేశించి నేనుమల్ల గ్రామ పర్యటనకు వచ్చేసరికి గ్రామంలో పారిశుద్ధ్య సమస్య వుండొద్దని సెక్రటరీకి సూచించారు. అనంతరం ఎంపిడివో అండాలుతో కలిసి అంగన్వాడీ ప్రైమరీ హైస్కూల్, పల్లె ప్రకృతివనం, గ్రామ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయులు కొరత వల్ల బోధనలో ఇబ్బంది కలుగుతుందని సదరు ఉపాధ్యాయులు ఎంపిపి దృష్టికి తేగానే సత్వరమే పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం ఉపసర్పంచ్



మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, నాగరాజు, తిరుమలేష్, లింగారెడ్డి, నాగరాజు, శ్రీను, వినయ్, వెంకట్‌రెడ్డి, మహేష్, వాహియా, ముగ్దూమ్, సురేష్, నవీన్, రాజు, గోపి, మనోహర్ రెడ్డి, సైదులు, నగేష్, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

# కిడ్నీ అవగాహన సదస్సు

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏగనిపై గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిడ్నీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల రెండో గురువారాన్ని ప్రపంచ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సూత్రాలు, కిడ్నీల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉద్యోగులకు తెలియజేశారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సూచన మేరకు తరచుగా రక్తపోటును తనిఖీ చేసుకోవాలని, అధిక రక్తపోటు ఉన్నవారు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలు, శరీర బరువు అదుపులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని డివైజియం ఎస్. సంతోష్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, పిట్ కార్యదర్శి రెక్కల గోపాల్, పిట్ ఇంజనీర్ వై. ప్రేమ్ కుమార్, అండర్ మేనేజర్ కామేశ్వర రావు, ఇంజనీర్ సాయి శ్రవణ్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సూపర్ వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జాల గ్రామంలో ఆర్థిక స్వలంబన, పురిపుష్టిపై గ్రామసభ

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం జాల గ్రామంలో గురువారం ఆర్థిక స్వలంబన, ఆర్థిక పురిపుష్టి గ్రామీణ బ్యాంకుల ఆధారం వినియోగంపై గ్రామసభ ఏర్పాటు చేసి ఆర్థిక విధానాలపై గ్రామీణ అభివృద్ధిపై, ఇన్సూరెన్స్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామసర్పంచ్ గుంటి మధుసూధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్వలంబన, ఇన్సూరెన్స్‌లపై తుర్కపల్లి స్వచ్ఛంద సంస్థ చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను, బ్యాంకు సేవలను ఉపయోగించుకుని ఆర్థికంగా బాగుపడాలని, ప్రతి ఒక్క ఆర్థిక స్వతంత్రం కావాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో గ్రామం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆర్థిక సోలంబనను వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పథకంలో లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, గ్రామ యువకులు పాల్గొని విజయవంతం చేశారు. స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొండం గణేష్ తదితరులు పాల్గొని స్వచ్ఛంద కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొండము నాగరాజు, కున్నాల మల్లారెడ్డి, కొల్లూరు ఆంజనేయులు, కొల్లు రమేష్,బత్తుల బాలయ్య, గుంటి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు మొగిలి ఇస్తారి నరిసింహులు, వార్డు సభ్యులు పరమేష్వర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు ఎలాంటి అనుమతి లేదు

వాంకిడి,ప్రభాతవార్త : వాంకిడి మండలంలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని వాంకిడి ఎస్ఐ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియేట్, 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో డీజే సౌండ్ వలన పిల్లలు రాత్రి వేళల్లో చదువుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని కావున డీజేలకు అనుమతి లేదని అన్నారు. విద్యార్థుల పరీక్షలు అయ్యే వరకు ఎలాంటి అనుమతి లేకుండా డీజేలు పెడితే డీజే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని డీజేను సీజ్ చేస్తామన్నారు.

# స్థలం అడిగారు..అనుమతు ల్లేకుండానే అక్రమణ

## -మండల సభలో సభ్యుల అందోళన..నిరసిస్తూ ఏకగ్రీవ తీర్మాణం

*మిర్యాలగూడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా మండల ప్రజాపరిషత్ స్థలాన్ని మున్సిపల్ అధికారులు తమకు ఇవ్వాలంటూ నామ మాత్రం లేఖలుఇచ్చి సంబంధితశాఖాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శిథిలమైన భవనాలను తొలగించి, శుభ్రం చేసి నిర్మాణాలకు సిద్దమంటూ మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరుపై మండల సభలో వాడివేడి చర్చ జరిగింది.




స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ కార్యాలయానికి అనుకొని 60 ఏళ్ళుగా తమ అదీనంలో ఉన్న క్వార్టర్స్, ప్రహారిగోడను తొలగించి సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మున్సిపల్ అవసరాలకు లేఖనిచ్చిన సంబంధిత అధికారులు తమశాఖ అనుమతులు లేకుండా వాటిని తొలగించి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించడంపై జడ్పిటిసి తిప్పన విజయసింహారెడ్డి , వైస్ఎంపిపి అమరావతి సైదులు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. స్థల అక్రమణను నిరసిస్తూ మున్సిపల్ అధికారుల వైఖరిపై అగ్రహం వ్యక్తం చేసిన సమావేశం స్థల అక్రమణను నిలిపివేయాలంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. తమ పరిధిలోని అస్తులను కాపాడుకోవడంలో తమశాఖ అధికారులు ఉన్నతాధికారులకు తీసుకెళ్లినట్లు అమె తెలిపారు. గ్రామాల్లో మిషన్భగీరధ నీటి సరఫరా విషయమై మండల సభలో సర్పంచులు ధారావత్ రామచంద్రునాయక్, శంకర్నాయక్లు సంబంధిత అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రారంభమైన నాలుగేళ్లు అవుతున్నప్పటికీ మిషన్ భగీరధ నల్లాల ద్వారా ఎలాంటి నీటి సరఫరాజరగకపోవడం, ప్రజలకు మంచినీరు అందించేందుకు బోర్లు మంచినీటి చేతిపంపుల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయని, దీంతో ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు తెలియ జేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంపై సంబంధిత ఎఇ కిషన్లాల్ను అడిగినప్పటికీ స్పష్టమైన సమాధానం రాకపోవడంతో జడ్పిటిసి, అగ్రోస్ అభివృద్ది సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , వైస్ఎంపిపి అమరావతి సైదులు అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిడిపిఓ మమత, ఎఇలు చిల్లంచర్ల అదినారాయణ, విజయలక్ష్మి, మండల పశువైద్యాధికారిణి నాయిని దుర్గారమాదేవి, డాక్టర్ అనుదీప్, ఎంపిటిసిలు అవుత రజిత, గుర్రయ్య, కటెట్టబోయిన వెంకటరమణవెంకన్నయాదవ్, సర్పంచులు బారెడ్డి అశోకేరెడ్డి, వలసాని పద్మఅర్జున్యాదవ్, ఎపిఎం కృష్ణమూర్తి , శేషన్న, ఇంచార్జి ఎపిఓ కళావతి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# చౌక బియ్యం పంపిణీలో అక్రమణాలపై ఉక్కుపాదం

## -డిప్యూటి తహశీల్ధార్ రామకృష్ణారెడ్డి

*మిర్యాలగూడ క్రైం, మార్చి 16 ప్రభాతవార్త*



ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందిస్తున్న చౌకబియ్యం వినియోగదారులకు అందించడంలో రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేంది లేదని పౌరసరఫరాలశాఖ డిప్యూటి తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని విద్యానగర్(హౌసింగ్బోర్డు ) రేషన్షాపును అకస్మికంగా తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించారు. తనిఖీలో 37.55 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉండడంతో ఇంచార్జి డీలర్ దీరావత్ అశోక్పై 6-ఎ కేసు నమోదు చేసి పక్కషాపు డీలర్కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం అయన మాటాల్డుతూ డీలర్లు నిలవ్వలు, పంపిణీ, సమయపాలన, రేట్ల పట్టికలను పారదర్శకంగా అమలు చేయాలని, అదే విధంగా రేషన్ బియ్యాన్ని వినియోగదారుల నుండే రేషన్ డీలర్లు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించే అక్రమవ్యాపారం చేస్తున్నారని, అక్రమంగా బియ్యం కొనుగోలు చేసినా, విక్రయించినా, తరలించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్బియ్యం కొనుగోలు దందాను ప్రోతాహించామని, అందుకు పాల్పడితే క్రిమినల్ చర్యలతో పాటు పిడియాక్ట్ అమలు చేసాతమన్నారు. దుకాణాలను వినియోగదారుల సౌకర్యార్ధం నిర్ణీత సమయంలో తెరిచి ఉంచాలని, అందుకు బిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. చౌక బియ్యం పంపిణీ వినియోగంపై నిఘా ఉంటుందని, వాటి అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అయన వెంట పౌరసరఫరాల అర్ఐ ఠాకూర్ సురేందర్సింగ్లున్నారు.

# జన చైతన్యయాత్ర జయప్రదం చేయండి

*గరిడేపల్లి మార్చి 16 ప్రభాతవార్త*



ఈనెల 17నుండి 29వరకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కారర్యదర్శివర్గ సభ్యులు నగర పాండు కోరారు. మండలకేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పోరేట్ విదానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాబితాలను ఏర్పాటు చేసి యాత్రలు చేస్తున్నాయన్నారు. దేశంలో ఒకే మతం, ఒకే కులం, ఒకే పార్టీ ఒకే విధానం ఉండాలని మోడీ కుట్రలు చేస్తునాన్నడని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాడని అన్నారు. తమ మాట వినని రాజకీయ నాయకులను ఈడి, సిబిఐల పేరిట దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో నిత్యావసరాల ధరలు పెంచి సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితికి తీసుకువచ్చిందని వాపోయారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కేంద్ర ప్రభుత్వ విధానాలకు పోరాడుతున్నది విద్యుత్ సవరణ బిల్లుల, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిలబడుతుంది. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు దొరలు, జమీందార్లను తరిమి రజాకార్లను గడ గడలాడించి నిజాం సర్కార్ను గద్దెదింపిందన్నారు. దళిత, గిరిజన మైనార్టీ, మహిళలపై బిసిలపై నిరంతరం దాడులు జరగుతున్నాయని రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అనాన్నరు. ఈ కారర్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, సిపిఎంపార్టీ మండల కార్యదర్శి ఎస్కె.యాకూబ్, దోసపాటి భిక్షం, సోమయ్య, అంబటి భిక్షం, నందిపాటి మట్టయ్య, నాగయ్య, ఎస్.వెంకన్న, సారెడ్డి, సైదిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా ప్రణయ కలహ ఉత్సవం

*మేళ్ళచెరువు మార్చి 16 ప్రభాతవార్త*



స్థానిక మైహోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం ప్రణయ కలహ ఉత్సవం ఉత్కంఠ భరితంగా సాగింది. అమ్మవారి తరపున అమరవాది వెంకటనర్సింహాచార్యులు, స్వామివారి తరపున ముడుంబైనర్సింహారంగాచార్యులు, మధ్యవర్తిగా శ్రీశ్రీశ్రీత్రిదండి అహోబిళరామానుజ జీయర్స్వామి వారు ప్రణయ కలహం ఉత్సవం జరిపించి స్వామివారిని, అమ్మవారిని ఒకటిగా గర్భాలయం సన్నిధికి చేర్చారు. తిరువీధి ఉత్సవం, అశ్వవాహనసేవ, దోపుఉత్సవం, నిత్యపూర్ణాహుతి, వేదఇతిహాసపురాణ స్తోత్రదివ్యప్రబంధపారాయణములు, హారతులు, దైవ నామస్మరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు చైరమన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, వినోద్రావు భార్గవి, రంజిత్రావు రాజిత, మునగాల రామమోహన్రావు అరుణ, నారంగ్ చంద్రశేఖర్పాండే, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, గడిపుడి సుధాకర్ రావు అరుణ, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై శ్రీమన్నారాయణాచార్యులు, వెంకటకృష్ణమాచార్యులు, శ్రీరంగనాధాచార్యులు, నడాదూర్ శేషాచార్యులు, జీయర్స్వామివారి శిష్యబృందం, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్కి ఉత్తమ యువజన సంఘం సేవ పురస్కారం

## రూ. 25వేలు నగదు అందజేత

*నకిరేకల్, మార్చి 16, ప్రభాతవార్త :*



నల్లగొండ జిల్లా నకిరేకల్కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కరోనా సమయంలో సేవలు అందించటంతో పాటు చిన్న పిల్లలకు వైద్యానికి సాయం, నిరుపేదలకు బియ్యం, నిత్యావసరాలు, అనాధ ఆశ్రమాలకు చేయూత, రక్తం అవసరం ఉన్నవారికి దాతల ద్వారా రక్తం అందించటం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలకు ఇలా ఎన్నో సేవలు గత 5 సంవత్సరాలుగా అందిస్తున్నారు. వీరి సేవలకు గుర్తించి భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ వారి నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి,జిల్లా యూత్ ఆఫీసర్ భూక్య ప్రవీన్సింగ్, పర్యావరణ వేత్త సురేష్గుప్తా చేతుల మీదుగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఉత్తమ యువజన సంఘం సేవ పురస్కారంతో పాటు రూ. 25వేలు నగదును స్థానిక నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో అందుకున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్కి ఎల్లవేళల ప్రోత్సాహం అందిస్తామని వీరిన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, సింగారపు మారుతి, బట్టిపల్లి వెంకన్న, గుండ్ల సైదులు, మంటిపల్లి కృష్ణ ప్రసాద్, పోతుల నవత, సారంగి మానస, తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని ఇంకా మరిన్ని సేవలు అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.